(PRGI NO: APTEL / 2023 / 88653)
పబ్లిక్ వ్యూ
తెలుగు దిన పత్రిక PUBLIC VIEW TELUGU DAILY

## విలేకరులు కావలెను

తెలుగు పత్రికారంగంలో సంచలన వార్తలతో దూసుకెళ్తున్న పబ్లిక్ వ్యూ తెలుగు దినపత్రికకు అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రిపోర్టర్లు కావలెను.

మీ రెజ్యూమ్ కింద వాట్సాప్ నెంబర్ కు పంపండి
9701132982

(PRGI NO: APTEL / 2023 / 88653)

# పబ్లిక్ వ్యూ

తెలుగు దిన పత్రిక PUBLIC VIEW TELUGU DAILY

సంపుటి : 2 సంచిక : 340 పేజీలు :8 సంపాదకులు : చిరికి లోకేశ్వరరావు ప్రచురణ : అనకాపల్లి ఆదివారం 23 ఆగస్టు 2026 వెల : 5/-రూ॥

VOLUME :2 ISSUE :340 PAGES :8 EDITOR : CHIRIKI LOKESWARA RAO PUBLISHED FROM :ANAKAPALLI SUN 23 AUGUST 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Kakinada,Eluru,Vijayawada,Guntur, Ongole, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




## బీజేపీ కొత్త టీమ్‌తో ప్రధాని మోదీ భేటీ

- ఢిల్లీలో బీజేపీ నూతన జాతీయ కార్యవర్గంతో ప్రధాని మోదీ సమావేశం
- కొత్త ఆలోచనలతో పార్టీని బలోపేతం చేయాలని బృందానికి దిశానిర్దేశం
- యువతను లక్ష్యంగా చేసుకుని 'యువ సంవాద్' కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి
- యూపీ, పంజాబ్ ఎన్నికల సన్నద్ధతపై త్వరలో పార్టీ సమీక్ష
- 'వందేమాతరం'పై కాంగ్రెస్ వైఖరిని విమర్శిస్తూ బీజేపీ తీర్మానం

- మిగతా 2లో

## రూ.7,000 కోట్లతో కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్లు..

### తెలంగాణకు ప్రయోజనం



- రూ.7,000 కోట్లతో ఎల్‌పీజీ పైప్‌లైన్ విస్తరణకు కేంద్రం ఆమోదం
- తెలంగాణలోని చర్లపల్లి నుంచి నాగ్‌పూర్ వరకు కీలక మార్గం
- దేశవ్యాప్తంగా 1,800 కిలోమీటర్ల మేర కొత్త లైన్ల నిర్మాణం
- ప్రాజెక్టును చేపట్టనున్న గెయిల్ ఇండియా లిమిటెడ్
- తగ్గనున్న రవాణా ఖర్చులు, ప్రమాదాల ముప్పు

దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు రూ. 7,000 కోట్ల వ్యయంతో ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించేందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ

- మిగతా 2లో


## యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2026 సీజన్ 2

### పోస్టర్ ఆవిష్కరించిన దిల్ రాజు.. ఫస్ట్ ప్రైజ్ రూ.3 లక్షలు!



పబ్లిక్ వ్యూ డెస్క్::తెలంగాణ సంస్కృతి, పండుగలు, చరిత్రను తమ కెమెరాతో ప్రపంచానికి చూపించాలనుకునే యువ ఫిల్మ్ మేకర్స్‌కు అదిరిపోయే అవకాశం . బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2026 – సీజన్ 2' నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. యువతలోని సృజనాత్మకతకు పదును

- మిగతా 2లో



## నన్ను, నా కుటుంబాన్ని టార్గెట్ చేశారు..

### మంత్రి కొండా సురేఖ లేఖ

- అవమానకర వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీకి విజ్ఞప్తి
- విచారణ జరుగుతున్న సమయంలో తనపై బహిరంగ విమర్శలు చేయడం సరికాదని వ్యాఖ్య
- కుమార్తె వ్యాఖ్యలను సురేఖ ఖండించాలని మల్లు రవి సూచన
- సురేఖ వివరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసిన మల్లు రవి

- మిగతా 2లో

## రూ.150కోట్ల నగదు బదిలీ..

### మరో వివాదంలో బీసీఐ ఛైర్మన్



నల్సార్ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఓ నిర్ణయంతో ఇటీవల వార్తల్లో నిలిచిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బీసీఐ ఛైర్మన్ మనన్‌కుమార్ మిశ్ర మరో వివాదంలో చిక్కుకున్నారు. మిశ్ర ఆధ్వర్యంలో బీసీఐలో ఆర్థిక అవకతవకలు, అనుమానాస్పద

- మిగతా 2లో

## సెప్టెంబరు 1 నుంచి తమిళ సినిమాలు నో రిలీజ్..



- ఓటీటీ స్ట్రీమింగ్ నిబంధనలపై థియేటర్ యాజమాన్యాలతో వివాదం
- ఎనిమిది వారాల తర్వాతే ఓటీటీలో విడుదల చేయాలని డిమాండ్
- నిర్మాతల మండలి కీలక ప్రకటన, షూటింగ్‌లకు ఇబ్బంది లేదు

- మిగతా 2లో



## డీఎస్సీపై చర్చకు రా.. టైమ్, డేట్ నీ ఇష్టం!

### జగన్‌కు నారా లోకేశ్ ఐదోసారి సవాల్

- విజయనగరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశం
- డీఎస్సీపై చర్చకు రావాలంటూ జగన్‌కు ఐదోసారి సవాల్ విసిరిన లోకేశ్
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని హామీ
- కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తానని భరోసా
- వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చేవారికి నో ఎంట్రీ అని స్పష్టం చేసిన లోకేశ్
- త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు

పబ్లిక్ వ్యూ డెస్క్:డీఎస్సీ నియామకాలపై చర్చకు రావాలంటూ వైసీపీ అధినేత జగన్ కు తాను ఐదోసారి సవాల్ విసురుతున్నానని, దమ్ముంటే చర్చకు రావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. "టైమ్, డేట్ నువ్వే ఫిక్స్ చెయ్.. డీఎస్సీపై చర్చకు నేను సిద్ధం. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోవడం కాదు, బయటకు రా!" అని లోకేశ్ తీవ్ర స్వరంతో జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. శనివారం విజయనగరం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీకి మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఎలా పనిచేశారని ఆయన ఎద్దేవా చేశారు."ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయని జగన్, ఇప్పుడు మేం పారదర్శకంగా భర్తీ చేసిన 16 వేల ఉద్యోగాలపై దుష్ప్రచారం చేస్తున్నారు. వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్లు అంటే కూడా ఆయనకు అవగాహన లేదు. అసెంబ్లీలో వారి ఆరోపణలకు సమాధానం చెప్పినా, బయటకు వచ్చి మళ్ళీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కష్టపడి టెట్, డీఎస్సీ రాసి ఎంపికైన ఉపాధ్యాయులను అవమానించడం మానుకోవాలి" అని లోకేశ్ హితవు పలికారు. జగన్ చెప్పే అబద్ధాలను కార్యకర్తలు బలంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**కార్యకర్తలే పార్టీకి బలం**

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, వారి

- మిగతా 2లో

## నారా లోకేశ్.. విద్యార్థుల్లో విద్యార్థిగా..

## టీచర్లలో టీచర్ గా..!



- విద్యావ్యవస్థలోని సమస్యలను తెలుసుకునేందుకు మంత్రి లోకేశ్ వినూత్న ప్రయత్నం
- విద్యార్థులతో విద్యార్థిలా, ఉపాధ్యాయులతో ఉపాధ్యాయుడిలా మమేకం
- విశాఖలో ఆధునికీకరించిన పాఠశాలను ప్రారంభించి, విద్యార్థులతో సరదాగా ముచ్చట
- విజయనగరంలో ఉపాధ్యాయులతో కలిసి కెమిస్ట్రీ క్లాస్‌లో కూర్చున్న వైనం
- లోకేశ్ ఆచరణాత్మక శైలిపై విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి హర్షం

- మిగతా 2లో

## ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్ కు సర్టిఫికెట్లు తీసుకురాకపోతే అది ఎవరితప్పు?

- మెగా డీఎస్సీపై విమర్శలను తిప్పికొట్టిన సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వంలో గ్రూప్ 1 పేపర్లు ప్లంబర్లతో దిద్దించారని ఆరోపణ
- రాజకీయ చెత్తను కూడా శుభ్రం చేయాలని ప్రజలకు పిలుపు
- గొడ్డలి పార్టీ పాలనలో నకిలీ మద్యంతో 30 వేల మంది చనిపోయారన్న సీఎం
- ఉత్తరాంధ్రను ఇండస్ట్రియల్ కారిడార్‌గా మారుస్తామని హామీ



పబ్లిక్ వ్యూ డెస్క్::మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ చేస్తున్న విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, జరగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్–1 సర్వీస్ పరీక్షల మూల్యాంకనంలో భారీ అవకతవకలు జరిగాయని, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, ఇంట్లో పనిచేసేవారితో సమాధాన పత్రాలు దిద్దించిన వాస్తవాలు వెలుగు చూస్తుండటంతో, ఇప్పుడు డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలమండ కోడూరులో జరిగిన 'స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. "మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి 300 పిటిషన్లు వేశారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగాలు ఇస్తుంటే, ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్‌కు సర్టిఫికెట్లు తేకపోతే అదెవరి తప్పు? క్రీడా కోటాను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచి ఉద్యోగాలిస్తే, ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారమే క్రీడాకారులకు

- మిగతా 2లో

## అలవరం కోడూరులో నెట్‌జీరో విధానాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు..

- నెట్‌జీరో గ్రామమే లక్ష్యం.. అలవరం కోడూరులో సీఎం చంద్రబాబు పర్యటన
- పర్యావరణ పరిరక్షణను ఇంటింటి ఉద్యమంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- వంటగది వ్యర్థాలతో సేంద్రియ ఎరువు, మురుగునీటికి ఇంటి వద్దే పరిష్కారాలు
- సౌర విద్యుత్‌తో ఇండక్షన్ స్టవ్ వినియోగం ద్వారా గ్యాస్, కరెంట్ ఆదా
- ఆదర్శంగా నిలుస్తున్న నెట్‌జీరో విధానాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళిక






### ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త


## 10,060 పోస్టులతో 'జాబ్ క్యాలెండర్ 2026' విడుదల

- విడుదలైన ఏపీ జాబ్ క్యాలెండర్
- 4 దశల్లో 10,060 ఉద్యోగాల భర్తీ
- సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వరుసగా నోటిఫికేషన్లు
- ఉన్నత విద్యాశాఖలో ఇప్పటికే 1,500 పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10,060 పోస్టులను భర్తీ చేసేందుకు ఉద్దేశించిన "జాబ్ క్యాలెండర్-2026"ను విడుదల చేసింది. ఈ మేరకు ఆర్థిక

- మిగతా 2లో

# పారిశ్రామిక కారిడార్‌గా ఉత్తరాంధ్ర.






- పరిశ్రమలు, ఫార్మా కేంద్రాలు, పెట్టుబడులతో నాలెడ్జ్ ఎకానమీ.
- డేటా సెంటర్లపై కొందరు తప్పుడు ప్రచారం.
- ప్రారంభంకాకుండానే నీళ్లు ఇంకిపోతున్నాయని అపోహలు సృష్టి.
- ప్రతిగ్రామం జీరో వేస్ట్ గ్రామంగా మారాలి.
- మన ఊరు--మన బాధ్యతతో స్వచ్ఛాంధ్ర సాధిద్దాం.
- గ్రూప్-1లో అక్రమాలతో ఏపీపీఎస్సీపై నమ్మకాన్ని దెబ్బతీశారు.
- గత పాలకుల తప్పిదాలను సరిదిద్దేందుకే మూడేళ్ల సమయం.
- అలమండ కోడూరు స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు.

**మాడుగుల(పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** ఉత్తరాంధ్రను పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని... అనకాపల్లి జిల్లాను రాష్ట్రంలోనే నంబర్-1 జిల్లాగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అనకాపల్లి ఇక బెల్లానికి మాత్రమే ప్రసిద్ధి చెందిన ప్రాంతం కాదని, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, డేటా సెంటర్లు, ఫార్మా, అల్యూమినియం తదితర పరిశ్రమలకు కేంద్రంగా మారుతోందని చెప్పారు. అనకాపల్లిని అన్ని కంపెనీలకు కేంద్రంగా, నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అలమండ కోడూరులో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ అలమండ కోడూరుగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించిన గ్రీన్ అంబాసిడర్లను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనకాపల్లి జిల్లా ఎన్డీఏకు కంచుకోటగా నిలిచిందని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో అనకాపల్లికి పెట్టుబడులు రాకపోవడంతో జిల్లా వెనుకబడిపోతుందని చాలామంది ఆందోళన చెందారని, ఇప్పుడు విశాఖకు మించి అనకాపల్లికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ సిటీ నిర్మాణం జరుగుతోందని, డేటా సెంటర్లు, ఫార్మా, అల్యూమినియం తదితర పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రకు మణిహారంగా ఏఎస్ఆర్ విమానాశ్రయాన్ని ఇటీవల ప్రారంభించుకున్నామని సీఎం చెప్పారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు రెక్కలు తొడుగుతుందని అన్నారు. ఏఐ, డేటా సెంటర్ల గురించి చిన్నారులు సైతం మాట్లాడటం సంతోషంగా ఉందన్నారు. దేశంలో తొలిసారిగా క్వాంటం కంప్యూటింగ్‌ను రాష్ట్రానికి తీసుకురావడం గర్వకారణమని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌ను నిర్మిస్తామని చెప్పారు. ఈ ప్రాంత యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి సమన్వయంతో అనకాపల్లిని భవిష్యత్తులో రాష్ట్రంలోనే అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## డేటా సెంటర్లకు పోలవరం నీళ్లు

డేటా సెంటర్లపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం విమర్శించారు. డేటా సెంటర్ నిర్మాణం ఇంకా ప్రారంభం కాకముందే నీళ్లు ఇంకిపోతాయని ప్రచారం చేయడం సరికాదన్నారు. ఒక డేటా సెంటర్ ప్రారంభిస్తే ఐదు డేటా సెంటర్ల స్థాయికి ప్రాజెక్టులు వచ్చాయని, ఐదు గిగావాట్ల సామర్థ్యం ఇక్కడికి వస్తే లక్షలాది మంది ఏఐ ప్రొఫెషనల్స్ తయారయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. అన్ని డేటా సెంటర్లకు కలిపి 3.5 టీఎంసీల నీరు మాత్రమే అవసరమవుతుందని తెలిపారు. పోలవరం నుంచి వచ్చే నీటితో అనకాపల్లి జిల్లాలోని ప్రతి చెరువును నింపుతామని స్పష్టం చేశారు. వచ్చే నెల మొదటి వారంలో అనకాపల్లికి గోదావరి నీటిని తీసుకువస్తామని సీఎం ప్రకటించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే నెల మొదటివారంలో అనకాపల్లికి నీరు పారిస్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ రిజర్వాయర్ పనులను రూ.29 కోట్లతో చేపడతామని, రైవాడ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. 30 ఏళ్ల క్రితం శ్రీకారం చుట్టిన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల31న ప్రారంభిస్తున్నామని సీఎం ప్రకటించారు. రెండేళ్లలో రాష్ట్రంలో రూ.2,250 కోట్లను అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేశామని తెలిపారు.

## పర్యావరణాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి

అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు, పెట్టుబడులు, కంపెనీలు రావడం మాత్రమే కాదని సీఎం అన్నారు. పరిశుభ్రమైన ప్రాంతాలు, స్వచ్ఛమైన పర్యావరణం కూడా అభివృద్ధిలో భాగమేనని చెప్పారు. ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛత, సమాజహితం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇళ్లు, రోడ్లు, పరిసరాలు అన్నీ మనవే అన్న భావనతో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ధర్మ కోనేరు పునరుద్ధరణ చేపట్టడాన్ని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలను సీఎం అభినందించారు. మన ఊరు--మన బాధ్యత సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇల్లు, వీధి, కార్యాలయం, పాఠశాల, మార్కెట్.. ప్రతి ప్రదేశం పరిశుభ్రంగా ఉన్నప్పుడే స్వచ్ఛమైన పర్యావరణం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి గ్రామాన్ని జీరో వేస్ట్ గ్రామంగా మార్చాలని, ఉత్పత్తి అయ్యే ప్రతి వ్యర్థాన్ని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో గత రెండేళ్లలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశామని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చెత్తను గుట్టలు గుట్టలుగా పోగేశారని, వర్షాల సమయంలో ఆ చెత్త వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యాయన్నారు. చెత్త నుంచి సంపద సృష్టిస్తామని చెప్పినప్పుడు ఆశ్చర్యంగా చూశారని, ఇప్పుడు చెత్త నుంచి గ్యాస్, ఎరువులు తయారు చేస్తున్నామని చెప్పారు. స్వచ్ఛ రథాల ద్వారా గ్రామాల్లో వ్యర్థాలను సేకరించి, వాటికి ప్రతిఫలంగా నిత్యావసర సరుకులు అందించే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతం పెంచేలా చర్యలు చేపట్టామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. స్వయం పేరుతో డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నామని సీఎం తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండింతల సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. గత పాలకులు సంక్షేమం పేరుతో రోడ్లను పట్టించుకోలేదని విమర్శించిన ఆయన, తమ ప్రభుత్వం రోడ్ల రూపురేఖలు మార్చిందని ముఖ్యమంత్రి చెప్పారు.



## రాజకీయాల్లో చెత్తనూ తొలగించాలి...

ప్రజలు రాజకీయ చెత్తను కూడా కడిగేయాలని సీఎం పిలుపునిచ్చారు. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. ప్రజలు మంచి నాయకత్వాన్ని ప్రోత్సహించినప్పుడే రాజకీయ నాయకులు కూడా తప్పులు చేయకుండా ఉంటారని చెప్పారు. మంచి పనులు చేయాలంటే రాజకీయాల్లోనూ ప్రక్షాళన అవసరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రజలు మంచి--చెడును విశ్లేషించి మంచి ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. 2019--24 మధ్య ఐదేళ్లలో గత ప్రభుత్వం విధ్వంసం, నేరాలనే నమ్ముకుందని సీఎం విమర్శించారు. నకిలీ, కల్తీ మద్యం కారణంగా 30 వేల మంది అనారోగ్యంతో చనిపోయారని ఆరోపించారు. ఇష్టానుసారంగా కల్తీ మద్యం వ్యవహారాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో నచ్చని వారి భూములను 22ఏలో పెట్టిందని ఆరోపించారు. ఇప్పుడు ప్రతి నెలా 9వ తేదీన 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమం కింద రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను సరిదిద్దేందుకే తమకు మూడేళ్ల సమయం పడుతోందని సీఎం అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా గత పాలకులు వ్యవహరించారని ముఖ్యమంత్రి విమర్శించారు. మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు 300కు పైగా పిటిషన్లు దాఖలయ్యాయని సీఎం తెలిపారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగ నియామకాలు చేపడితే, ఏడాది తర్వాత డీఎస్సీపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఉపాధ్యాయులను అగౌరవపరిచేలా గతంలో వ్యవహరించారన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యమిస్తూ... వారిని ప్రోత్సహించేలా ప్రభుత్వం పని చేస్తుంటే... క్రీడా కోటాలో ఉద్యోగాలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించడం సరికాదన్నారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, జరగనివ్వబోమని స్పష్టం చేశారు. గ్రూప్-1 సర్వీసు పరీక్షల మూల్యాంకనంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని సీఎం ఆరోపించారు. ఇష్టానుసారంగా పేపర్లు దిద్దడంతో అర్హులైన అభ్యర్థుల భవిష్యత్తు అంధకారమైందన్నారు. ప్లంబర్లు, ఇంటి పనివారు, అటెండర్లు, ఎలక్ట్రీషియన్లతో గ్రూప్-1 సర్వీసు పేపర్లు దిద్దించారని ఆరోపించారు. ఆ వాస్తవాలు వెలుగులోకి వస్తున్న సమయంలో డీఎస్సీపై ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదన్నారు. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## అసమానతలు తగ్గాలి...పేదరికం పోవాలి

ఆర్థిక అసమానతలు తగ్గి ప్రతి ఒక్కరి ఆదాయం పెరగాలని సీఎం అన్నారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే అభివృద్ధికి అసలైన బెంచ్‌మార్క్ అని చెప్పారు. దీపం--2.0 ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన మొత్తాన్ని నాలుగు నెలలకు ఒకసారి ఆడబిడ్డల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టంగా తీర్చిదిద్దుతున్నామని సీఎం చెప్పారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు వచ్చే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ప్రపంచాన్ని జయించే విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి మన ఉపాధ్యాయులకు ఉందని చెప్పారు. 2047 నాటికి భారత్ అగ్రదేశంగా, వికసిత్ భారత్‌గా అవతరిస్తుందని సీఎం అన్నారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కూడా 2047 నాటికి అధిక తలసరి ఆదాయంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, నారాయణ, కొల్లు రవీంద్ర, ఎంపీలు సీఎం రమేష్, చింతకాయల విజయ్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి సహా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.













## పురాతన అరుదైన నాణేలు.. కరెన్సీ నోట్ల ప్రదర్శన

- డీపాల్ విద్యార్థులను ఆకట్టుకున్న పురాతన నాణేలు



**అచ్యుతాపురం, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** మండలంలోని యర్రవరం డీపాల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం నిర్వహించిన వివిధ దేశాల నాణేలు, కరెన్సీ నోట్ల ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. పూర్వకాలానికి చెందిన అరుదైన నాణేలు, వివిధ దేశాల కరెన్సీ నోట్లు, చారిత్రక ప్రాధాన్యం కలిగిన నాణేలను ప్రదర్శనలో ఉంచారు.

నాణేలపై ఉన్న చిత్రాలు, చిహ్నాలు, వాటి విలువ, చారిత్రక నేపథ్యాన్ని విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. వివిధ దేశాల కరెన్సీ నోట్లను చూసి వాటి ప్రత్యేకతలను తెలుసుకున్నారు. నాణేల సేకరణతో చరిత్ర, ఆర్థిక వ్యవస్థపై అవగాహన పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.

ప్రదర్శనను సందర్శించిన అతిథులు విద్యార్థుల ఆసక్తిని అభినందించారు. కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయినీ అవార్డు గ్రహీత నిర్మల, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ శ్యామ్, పాఠశాల ఫాదర్ మెర్లిన్, విశ్రాంత ఎస్సై గోపాల్‌రావు, నాణేల సేకరణకర్త రాజాజీ, పీఈటీ అప్పారావు, సుజి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శీఅభయ ఆంజనేయస్వామికి పూజలు

- ఘనంగా ప్రథమ వార్షికోత్సవం





**అచ్యుతాపురం, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** మండలంలో మల్లవరం గ్రామంలో శ్రీఅభయ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పుష్పాలతో అలంకరించారు. భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

వార్షికోత్సవం సందర్భంగా పిన్నంరాజు వాసు, కండిపల్లి శ్రీనివాసరావు కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని వేడుకున్నారు.

కార్యక్రమంలో పిన్నంరాజు రవీంద్రరాజు, పిన్నంరాజు కృష్ణంరాజు, మణిరాజు, శివాజీ, చిరంజీవిరాజు, రావి శోభన్‌బాబు, రమణ, పెదరమణ, చిన్నరాజు, సంజీవి, గురుమూర్తి, చంద్రిక అప్పలరాజు, దూలి గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోగొట్టుకున్న విద్యార్థి.

**రాంబిల్లి (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** మండలం, గోకివాడ గ్రామంలో నివసిస్తున్న ద్వారపూరెడ్డి నాగేశ్వరరావు యలమంచిలి నుంచి గోకివాడ ఆటోలో శనివారం వెళు న్నప్పుడు నారాయణపురం వద్ద అతని బ్యాగ్ పడిపోయింది. ఆ బ్యాగ్ లో పదో తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ ఉన్నాయని బాధితులు వాపోయాడు. ఆ బ్యాగ్ ఎవరికైనా దొరికినట్లయితే 7893829618 నెంబర్ కి సమాచారం ఇవ్వాలని కోరారు.ద

# ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పప్పల చలపతిరావు.



**యలమంచిలి ( పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22.** మాడుగుల నియోజకవర్గంలోని అలమండ కోడూరు గ్రామంలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర' పారిశుధ్య, అభివృద్ధి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అనుమతులు లేకుండా బఫర్ జోన్ లో అనధికార నిర్మాణం.





**లంకెలపాలెం (పబ్లిక్ వ్యూ)ఆగస్టు 22.:** జీవీఎంసీ పరిధి 79 వ వార్డు లంకెలపాలెం ఏలేరు కాలువ ఆనుకొని ఉన్న బఫర్ జోన్లో ఒక అనాధికార నిర్మాణం సర వేగంగా జరుగుతుంది. జనసేన పార్టీకి చెందిన నాయకుడు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడం నిర్మాణం చేపట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకనే తమ ఉద్యోగానికి ఇబ్బంది వస్తుందని టౌన్ ప్లానింగ్ సిబ్బంది చర్యలకు వెనకాడుతున్నారనే గుసగుసలు బహిరంగంగానే విడిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయాన్ని రక్షణగా నిలవాల్సిన అధికారి పార్టీ నాయకులే కంచె చేలు మేసిన చందంలా జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతూ లంకెలపాలెం సర్వే నెంబర్ 42లో భారీ అక్రమ నిర్మాణానికి పాల్పడుతుండటం కొసమెరుపు. అనధికార నిర్మాణం పట్ల టౌన్ ప్లానింగ్ సిబ్బంది మేనమాసాలు లెక్కిస్తూ చూస్తూనే ఉన్నారు తప్ప ఎటువంటి అభ్యంతరాలు తెలుపకుండా మీన్నుకుండిపోయారు. సాధారణ ప్రజలు చిన్న రేకుల షెడ్ వేస్తేనే పీకేసే అధికారులు అధికార పార్టీకి చెందిన నాయకుడు నిర్మిస్తున్న కట్టడానికి మాత్రం ఎటువంటి అనుమతులు లేకపోయినా చూస్తూ ఉండిపోవడం ఈ ప్రాంతంలో విచిత్రంగా మారింది. బఫర్ జోన్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదు.ఏలేరు కెనాల్ కి 100 మీటర్ల దూరంలో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదు. అయినప్పటికిని నిబంధనలన్నీ తుంగలోకి తొక్కి అక్రమ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. ఇంత జరుగుతున్న అటువైపు కన్నెత్తి చూడడానికి జీవీఎంసీ సిబ్బంది జంకుతున్నారు. ఇటీవల అధికార పార్టీ ఎమ్మెల్యేలు తమ పార్టీ నాయకులు నిబంధనకు విరుద్ధంగా వ్యవహరించిన క్షమించేది లేదని ఊక దుంపుడు ప్రచారాలు చేస్తున్నారు. సదర అధికార పార్టీ నాయకుడి అనాధికారి నిర్మాణం పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి. అధికార పార్టీ ఎమ్మెల్యేలు చెబుతున్నది ప్రచార ఆర్భాటమా లేక చిత్తశుద్ధి ఉందో లేదో అనాధికారి నిర్మాణ విషయంలో తేలిపోనుంది. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ అనధికారి నిర్మాణం పై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రియల్,ఎస్టేట్,మాఫియాకు చెందినవ్యక్తులపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలి.

వి.ఆర్.పురంఏపీయూడబ్ల్యూజే పాత్రికేయులు



**వి.ఆర్.పురం (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** రియల్,ఎస్టేట్,మాఫియాకుచెందినవ్యక్తులపై,చట్టపర మైనచర్యలుతీసుకోవాలని,వి.ఆర్.పురం ఏపీయూడబ్ల్యూజే,పాత్రికేయులుప్రభుత్వాన్నికోరారు. విజయనగరంజిల్లాపూసపాటివేగ,మండలానికి చెందినవిశాలాంధ్ర,విలేఖరిపందిరిపల్లి,గోవిందపై ఇటీవలజరిగిన,రియల్, ఎస్టేట్,మాఫియాకుచెంది నవ్యక్తులుదాడికి,పాల్పడినఘటనపై,వి.ఆర్.పురం ఏపీయూడబ్ల్యూజే,పాత్రికేయులబృందంతీవ్రంగాఖం డించారు.విశాలాంధ్ర(విలేఖరి) గోవిందపైజరిగినదాడి ని,ఖండిస్తూ శనివారంపాత్రికేయులబృందం,స్థానిక ఎస్.ఐ.షేక్ సాదిక్,కుసమస్యల తోకూడినవినతి పత్రాన్నిఅందజేశారు.ఈసందర్భంగా ఏపీయూడబ్ల్యూజే,పోలవరం జిల్లాఉపాధ్యక్షులుమసకపల్లి, సత్తిబాబు మాట్లాడుతూ ప్రజాసమస్యలను,వెలు గులోకితీసుకురావడంతోపాటు,అక్రమకార్యకలాపాలను,ప్రశ్నిస్తున్నగోవిందపై,రియల్,ఎస్టేట్,మాఫి యాకుచెందినవ్యక్తులుదాడిచేయడం, పాత్రికేయు లస్వేచ్ఛకు,భద్రతకువిఘాతంకలిగించే,చర్యగాభావి స్తున్నామని,స్పష్టం చేశారు.ఈఘటనపైసమగ్ర,దర్యా ప్తుజరిపి,దాడికిపాల్పడినవ్యక్తులనుగుర్తించివారిపై, చట్టపరంగాకఠినచర్యలుతీసుకోవాలని,కోరారు.భవి ష్యత్తులోజర్నలిస్టులపై, ఎలాంటిదాడులు,పునరావృ తంకాకుండాతగిన,భద్రతచర్యలుచేపట్టాలని,ప్రభుత్వాన్నికోరారు.ఈకార్యక్రమంలోనాగేంద్రబాబు,(ప్రజాజ్యోతి)రమేష్,(సాక్షి) వల్లిసుందరం(ఆంధ్రప్రభ) కప్పలకృపారావు(ఈమాట)విజయరాజు(ఆంధ్రసింహం)తదితరులుపాల్గొన్నారు.

## 516 జాతీయ రహదారిపై వీరభద్రపురం సమీపంలో రోడ్డు ప్రమాదం.. ఆటోను ఢీకొట్టిన ట్రాక్టర్...

**అడ్డతీగల, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22::**అడ్డతీగల మండలం వీరంపాలెం గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు రాజవొమ్మంగి మండలం అమ్మిరేకుల గ్రామానికి ఒక శుభకార్యం నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా, శనివారం అడ్డతీగల మండలం వీరభద్రపురం సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారి 516పై ప్రయాణిస్తున్న ఆటోను వీరభద్రపురం జంక్షన్ లో ట్రాక్టర్ ఒక్కసారిగా వచ్చి ఢీ కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న 12 మందిలో నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో లోతా. లక్ష్మీ, బచ్చల .చంటమ్మ, పేరు. కాంతమ్మ, రేవుల. ఈశ్వరమ్మ గాయపడ్డారు.

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను బయటకు తీసి, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న 108 వాహనంలో గాయపడిన నలుగురిని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వారికి అత్యవసర చికిత్స అందించారు. రోడ్డు సేఫ్టీ బోర్డు చాతికి తగలడంతో లోతా. లక్ష్మి 55 ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై అడ్డతీగల పోలీసులు ఎస్సై బి. వినోద్ వారి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన ప్రమాదంపై ఆరా తీశారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బి .వినోద్ తెలిపారు.

## చిన్నారుల్లో వైకల్యాలను తొలిదశలోనే గుర్తించాలి: సీడీపీవో క్రాంతికుమారి....

**అడ్డతీగల, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22::**చిన్నారులలో శారీరక, మానసిక వైకల్యాలను చిన్న వయసులోనే గుర్తించి, తగిన చికిత్స ప్రత్యేక శిక్షణ అందిస్తే వారి ఆరోగ్యం, అభివృద్ధిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని, అడ్డతీగల సీడీపీవో క్రాంతికుమారి అన్నారు. అడ్డతీగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంగన్వాడీ కార్యకర్తలకు పిల్లల్లో వైకల్యాల గుర్తింపు, నవచేతన, ఆదర్శశీల అంశాలు, సమ్మిళిత విద్య ప్రాముఖ్యతపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీడీపీవో క్రాంతికుమారి మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదల దశలో కనిపించే శారీరక, మానసిక, అభ్యాస సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తొలిదశలోనే గుర్తించడం ఎంతో ముఖ్యమన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని పిల్లలను నిరంతరం పరిశీలిస్తూ, వారి అభివృద్ధిలో ఏవైనా అసాధారణ లక్షణాలు కనిపిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమ్మిళిత విద్య ద్వారా వైకల్యం ఉన్న పిల్లలకు ఇతర పిల్లలతో సమానంగా విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు తగిన కృషి చేయాలని తెలిపారు.


శిక్షణ కార్యక్రమంలో పిల్లల్లో వివిధ రకాల వైకల్యాలను గుర్తించే విధానం, ప్రారంభ దశలో తీసుకోవాల్సిన చర్యలు, సమ్మిళిత విద్య ద్వారా అందించాల్సిన సహకారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డి ఆర్ పి లు మురళి మాస్టర్, జగదీష్ మాస్టర్, ఈశ్వరరావు మాస్టర్, సతీష్ కుమార్ రెడ్డి మాస్టర్, ఐ సి డి ఎస్ సూపర్‌వైజర్లు పి. అరుణలత, సీహెచ్. బాపనమ్మ, బి. స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండ



**కవిటి(పబ్లిక్ వ్యూ) ఆగస్ట్22:**మండలంలోని కవిటి పంచాయతీ ప్రగడ పుట్టగ గ్రామంలో ఇటీవల కిడ్నీ వ్యాధితో మరణించిన దొలయి.సోమేశ్ కుటుంబానికి ప్రగడపుట్టుగ యువత అండగా నిలిచింది.నిరుపేద కుటుంబానికి చెందిన సోమేశ్ కుటుంబానికి రూ 40,200/- నగదును అందజేసి సేవా గుణాన్ని చాటుకున్నారు.ఆపదలో సహాయం చేయడమే మానవ ధర్మం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బదకల. ప్రసాద్,బండారు.మిన్నారావు,ఆర్ఎంపి మోహన్, బదకల.శరత్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి శిక్షణలో ఆటలతో విద్యాబోధనకు ప్రాధాన్యం





**గంగవరం (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** అంగన్వాడీ కేంద్రాల్లో 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు ఆటల ద్వారా విద్యాబోధన అందించడం ద్వారా వారి సమగ్ర అభివృద్ధికి బాటలు వేయవచ్చని సీడీపీఓ వి. సుచరిత ఆదిలక్ష్మి అన్నారు. గంగవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ భాలికున్నత పాఠశాల లో నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు అంగన్వాడీ టీచర్లకు శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీఓ వి. సుచరిత ఆదిలక్ష్మి మాట్లాడుతూ, చిన్నారుల ప్రారంభ దశలోనే వారికి సరైన విద్యా పునాదులు కల్పించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. పిల్లలకు పాఠాలను కేవలం బోధించడం కాకుండా ఆటలు, పాటలు, కథలు, చిత్రాలు, వివిధ కార్యకలాపాల ద్వారా నేర్పించినప్పుడు వారు ఆనందంగా నేర్చుకుంటారని తెలిపారు. ఆటల ఆధారిత విద్య ద్వారా పిల్లల్లో భాషా నైపుణ్యాలు, ఆలోచనా శక్తి, సృజనాత్మకత, శారీరక మరియు సామాజిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు.ప్రతి చిన్నారి ప్రత్యేకమైన సామర్థ్యాలను కలిగి ఉంటారని, వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే విధంగా అంగన్వాడీ టీచర్లు బోధనా పద్ధతులను రూపొందించుకోవాలని ఆమె సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు ఆహ్లాదకరమైన అభ్యసన వాతావరణంగా ఉండాలని, పిల్లలు ఆసక్తిగా కేంద్రాలకు వచ్చేలా సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు.శిక్షణలో భాగంగా ఆటల ద్వారా విద్యాబోధన చేసే విధానాలను అంగన్వాడీ టీచర్లకు ఆచరణాత్మకంగా వివరించారు. చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక, భాషా మరియు జ్ఞానాత్మక అభివృద్ధికి ఇటువంటి శిక్షణలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి--2 టి. మల్లేశ్వరరావు, సీడీపీఓ వి. సుచరిత ఆదిలక్ష్మి, సూపర్‌వైజర్లు కుమారి, సీత, డీఆర్‌పీలు శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రిసార్టుల్లో ఆకస్మిక తనిఖీలు.. నిబంధనలు పాటించాలి



ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, ఆగస్టు 22:** రిసార్టులు, రెసిడెన్సీలలో మద్యం వినియోగానికి సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని రంపచోడవరం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ సూచించారు. డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు శనివారం రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మారేడుమిల్లి, రంపచోడవరం మండలాల్లో ఉన్న వివిధ రిసార్టులు, రెసిడెన్సీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా రిసార్టుల్లో పార్టీలు, ఈవెంట్లు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా సంబంధిత ఈవెంట్ పర్మిట్ తీసుకోవాల్సి ఉంటుందని యాజమాన్యాలకు అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ రిసార్టుల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు.అదేవిధంగా రిసార్టుల పరిధిలో ప్రమాదకరమైన వాగులు, కాలువలు ఉన్న ప్రాంతాల్లో 'ప్రమాదం' సూచించే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యాటకులు ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా స్వీయ నియంత్రణ పాటించేలా వారికి అవగాహన కల్పించాలని రిసార్టుల యాజమాన్యాలను కోరారు.తనిఖీల్లో భాగంగా ప్రస్తుతం ఏ రిసార్టులోనూ మద్యం సంబంధిత అక్రమ లేదా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించలేదని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ హెచ్చరించారు.ఈ తనిఖీల్లో రంపచోడవరం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్తో పాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నెల్లిపూడి లో లో ఎమ్మెల్యే శిరీష దేవి పర్యటన

### బుడ్డిగ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో తెదేపాలో భారీ చేరికలు

**గంగవరం, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** గంగవరం మండలంలో ఎమ్మెల్యే శిరీషా దేవి ఆదివారం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నెల్లిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సీఆర్ఎల్‌టీ ఫౌండేషన్ చైర్మన్ బుడ్డిగ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఆదివారం ఉదయం నెల్లిపూడిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళు లర్పించనున్నారు. అనంతరం సతీష్ గౌడ్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో పలువురు నాయకులు, కార్యకర్తలతో పాటు నెల్లిపూడికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. వారందరికీ ఎమ్మెల్యే శిరీషా దేవి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించనున్నారు.

అనంతరం మధ్యాహ్నం బుడ్డిగ సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, 'రెండేళ్ల నమ్మకం--తెదేపా' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను శనివారం బుడ్డిగ సతీష్ గౌడ్‌తో పాటు తెదేపా నాయకులు పాము అర్జున్, కనిగిరి రాంబాబు, పల్లాల వెంకటరెడ్డి, డి. భానుప్రకాష్, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ఎం. శివ తదితరులు పరిశీలించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

# మెరుగైన ఆరోగ్యం కొరకు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి వీర పాండ్యన్**

**అరకులోయ (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** ఆరోగ్యకరమైన జీవనానికి పరిసరాల పరిశుభ్రత ఎంతో దోహదం చేస్తుందని రాష్ట్ర ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి జి.వీర పాండ్యన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అరకు మండలం గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ నిషాంతి.టి, జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, పాడేరు ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ లతో కలిసి సంయుక్తంగా కార్యక్రమం లో పాల్గొన్నారు.జిల్లాలో ఈ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర- కార్యక్రమం గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అధికారులతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా పి హెచ్ సి ఆవరణలో మొక్కలు నాటి, అధికారులు, ఉద్యోగులతో పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఇతర చెత్తతో కలపకుండా వేరు చేసి, నిర్దేశిత విధానంలో పారవేయాలని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిహెచ్ సీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచిన స్థానిక పంచాయతీ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోనల్ ప్రాంతీయ చైర్మన్ సియ్యాది దొన్నుదొర, గ్రామ స్వర్ణలయాల నోడల్ అధికారి పిఎస్ కుమార్, జిల్లా అధికారులు, మండల అధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాతృభాష వాలంటీర్లకు గౌరవ వేతనం పెంచాలి

- పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వేతనం పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్
- గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం సేవలందిస్తున్నా.. కనీస ఆదాయానికి నోచుకోని దుస్థితి



**గూడెం కొత్తవీధి, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు వారి మాతృభాషలో విద్యాబోధన చేస్తూ గిరిజన విద్యాభివృద్ధికి కీలకంగా సేవలందిస్తున్న మాతృభాషా విద్యా వాలంటీర్ల గౌరవ వేతనాన్ని ప్రభుత్వం తక్షణమే పెంచాలని గూడెం కొత్తవీధి మండల మాతృభాషా ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు, బొర్రామామిడి ఎంపీపీ పాఠశాల మాతృభాషా వాలంటీర్ గెమ్మెల లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గిరిజన ప్రాంతాల్లో మాతృభాష తెలిసిన ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధిస్తూ, పాఠశాల విద్యకు--గిరిజన పిల్లల మాతృభాషకు మధ్య వారధిగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రభుత్వం అందిస్తున్న గౌరవ వేతనం మాత్రం వారి శ్రమకు, బాధ్యతలకు ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసర వస్తువుల ధరలు, రవాణా ఖర్చులు, కుటుంబ పోషణ వ్యయాలు గణనీయంగా పెరిగాయని, ఇప్పటికే అందుతున్న గౌరవ వేతనం కనీస దినసరి కూలీ స్థాయికి కూడా చేరకపోవడం బాధాకరమని లక్ష్మణరావు పేర్కొన్నారు. నెలంతా పాఠశాలల్లో విద్యార్థులకు సేవలందిస్తున్న మాతృభాషా వాలంటీర్లకు కుటుంబాన్ని పోషించుకునే స్థాయిలో ఆదాయం లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గిరిజన విద్యార్థులకు మాతృభాషలో విద్యాబోధన చేయడం వల్ల వారు పాఠ్యాంశాలను త్వరగా అర్థం చేసుకోవడంతో పాటు పాఠశాలపై ఆసక్తి పెంచుకుంటున్నారని ఆయన అన్నారు. గిరిజన విద్యలో మాతృభాషా వాలంటీర్ల పాత్రను గుర్తించి, వారి సేవలను ప్రభుత్వం గౌరవించాలని కోరారు.ప్రభుత్వం మాతృభాషా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు, వాలంటీర్లకు ప్రస్తుత జీవన వ్యయాలకు అనుగుణంగా గౌరవ వేతనం పెంచాలని, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని లక్ష్మణరావు విజ్ఞప్తి చేశారు. అలాగే మాతృభాషా వాలంటీర్ల సేవలకు తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు."గిరిజన పిల్లల భవిష్యత్తు కోసం మా వంతు బాధ్యతగా విద్యాబోధన చేస్తున్నాం. ప్రభుత్వం మా సేవలను గుర్తించి, కనీస జీవన ప్రమాణాలకు అనుగుణంగా గౌరవ వేతనం పెంచాలి. ఇది మా వ్యక్తిగత డిమాండ్ కాదు.. గిరిజన విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం" అని గెమ్మెల లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు.


## లకవరపేట స్వర్ణ సచివాలయంలో ఆగష్టు 24న పీజీఆర్ఎస్



**గూడెం కొత్తవీధి, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని గ్రామ సచివాలయాల స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జీకేవీధి ఎంపీడీవో బీహెచ్పీ రమణబాబు తెలిపారు.ఈ నెల 24వ తేదీ సోమవారం లకవరపేట స్వర్ణ గ్రామ సచివాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి సమస్యలు, వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని తెలిపారు.లకవరపేట పరిసర గ్రామాల ప్రజలు తమ సమస్యలు, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించిన వినతులను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఎంపీడీవో రమణబాబు కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## పీవీటీజీ గ్రామాల అభివృద్ధిపై క్షేత్రస్థాయి పరిశీలన


**జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వంతల దేవదాసు**



**గూడెం కొత్తవీధి, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గృహ నిర్మాణాలు, మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించేందుకు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వంతల దేవదాసు జీకేవీధి మండలంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. పర్యటనలో భాగంగా వంచుల పంచాయతీ పరిధిలోని ఎల్లవరం, కట్టువీధి పీవీటీజీ గ్రామాలను సందర్శించి, స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పీఎం జన్మన్ పథకం కింద చేపడుతున్న గృహ నిర్మాణాలు, నిర్మాణాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలు, రహదారులు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులపై వివరాలు సేకరించారు.పీవీటీజీ కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని దేవదాసు కోరారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామస్థులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.పీవీటీజీ కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు గృహాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఈ పర్యటనలో హౌసింగ్ ఏఈ విమల, వర్క్ ఇన్స్పెక్టర్లు సెగ్గే సూరిబాబు, చిట్టిపడాల్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి చల్లంగి అచ్యుత్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పరనింద, ఆత్మస్తుతి మానండి

**ఆదివాసీ సంఘాలకు భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజబాబు హితవు**



**గూడెం కొత్తవీధి, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** జీఓ నంబర్ 3 పునరుద్ధరణ కోసం పోరాడుతున్న ఆదివాసీ సంఘాలు పరస్పర విమర్శలు, పరనింద, ఆత్మస్తుతికి దూరంగా ఉండి ఐక్యంగా పోరాడాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు సూచించారు.స్థానిక గిరిజనులకు ఉపాధ్యాయ నియామకాల్లో శతశాతం రిజర్వేషన్ కల్పించే జీఓ నంబర్ 3ను సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో దాని పునరుద్ధరణ కోసం ఉద్యమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీఓ నంబర్ 3ను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎంపీతో పాటు గిరిజన సలహా మండలి సభ్యులు శతశాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న కృషిని ఆదివాసీ ప్రజలు ప్రశ్నించాలని అన్నారు. ప్రభుత్వం ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు.చర్చలకు వెళ్లిన సంఘాలను, వెళ్లని సంఘాలు విమర్శించడం సరికాదని, అందరి లక్ష్యం శతశాతం రిజర్వేషన్ సాధించడమేనని అన్నారు. పరస్పరం గౌరవించుకుంటూ ఐక్యంగా ఉద్యమిస్తేనే ఫలితం త్వరగా సాధ్యమవుతుందని రాజబాబు పేర్కొన్నారు.

# డ్రగ్స్ వల్ల వచ్చే అనర్ధాలు తెలుసుకోండి...!

**విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు**

**కొయ్యూరు, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలను విద్యార్థులు తెలుసుకొని వాటి జోలికి వెళ్ళద్దని కొయ్యూరు సీఐ బి శ్రీనివాసరావు హితబోధ చేశారు. శనివారం మండలంలోనికొయ్యూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి,విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, భోజనం నాణ్యత, విద్యార్థుల సంక్షేమం మరియు బోధనా సిబ్బంది పనితీరును పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారిసమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్య మరియు కెరీర్ అవకాశాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, పిల్లలకు రాజ్యాంగం కల్పించిన రక్షణలు, మహిళలపై నేరాల నివారణ, డిజిటల్ భద్రత మరియు రోడ్డు భద్రత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందిస్తున్న: సిఐ**

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని



భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని పోలీసు అధికారులు సూచించారు. ముఖ్యంగా గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియా మరియు డిజిటల్ వేదికలను జాగ్రత్తగా వినియోగించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు.

విద్యార్థుల భద్రత, సంక్షేమం పట్ల పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక దృష్టి సారిస్తూ, పాఠశాలలు మరియు విద్యార్థులతో సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంప ఎస్సై సిదరి శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ అంబటి నూకరాజు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాదారులపై కొయ్యూరు పోలీసుల ఉక్కుపాదం ...!

- ఇద్దరు అన్నదమ్ములు సెంట్రల్ జైలుకు తరలింపు...



**కొయ్యూరు, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:** ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని దొడ్డవరం గ్రామానికి చెందిన మాగాపు చక్రవర్తి, మాగాపు గంగాధర్ ఇద్దరూ అన్నదమ్ములు. వీరిపై గతంలో పలు గంజాయి అక్రమ రవాణా మరియు ఇతర సంబంధిత కేసులు నమోదయ్యాయి. పదేపదే గంజాయి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతూ, యువతను మాదకద్రవ్యాల వైపు ఆకర్షించే విధంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో వీరి కార్యకలాపాలను పోలీసులు గుర్తించారు.

ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా, గంజాయి అక్రమ రవాణా కార్యకలాపాలకు పాల్పడుతున్న వీరిపై చట్టపరమైన చర్యలు చేపట్టి, సంబంధిత నిర్బంధ ఉత్తర్వుల మేరకు మాగాపు చక్రవర్తి, మాగాపు గంగాధర్‌లను సెంట్రల్ జైలు, విశాఖపట్నంకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ...

మండలంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు మరియు సరఫరాకు పాల్పడే వారికి ఇది స్పష్టమైన హెచ్చరిక. గంజాయి వ్యాపారాన్ని కొనసాగిస్తూ యువత భవిష్యత్తును నాశనం చేసే వారిపై పోలీసులు ఎటువంటి ఉపేక్ష చూపరు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై అందుబాటులో ఉన్న చట్టపరమైన అన్ని మార్గాలను ఉపయోగించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులకు సహకరించే వారు, వారికి ఆశ్రయం కల్పించే వారు, రవాణా లేదా ఇతర విధాలుగా సహకరించే వారిపైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కొయ్యూరు మండల ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి:

గంజాయి అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలి.మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేయాలి అన్నారు.

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారికి కొయ్యూరు పోలీసుల హెచ్చరిక --- చట్టం నుండి తప్పించుకునే అవకాశం లేదు అని ఈ సందర్భంగా కొయ్యూరు పోలీసులు హెచ్చరించారు.


# ఏకలవ్య పాఠశాలలో ఇదేమి దుర్గంధ మయ్యా... !

- పాఠశాల నీరు రోడ్డుపైకి వదలడంతో వాహనదారులు ఇబ్బందులు...
- సమస్య పరిష్కరించకపోతే రోడ్డును దిగ్బంధం చేస్తాం...
- అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి" పోట్టిక సత్యనారాయణ"

**కొయ్యూరు, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22::** కోట్లాది నిధులతో హంగు ఆర్భాటాలతో బాలారంలో నిర్మించిన ఏకలవ్య పాఠశాల పుణ్యమా అంటూ రహదారిపై ప్రయాణించే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏకలవ్య పాఠశాలలో ఉపయోగించే నీటినంతటని రోడ్డుపైకి వదలడంతో మురికి గుంతగా మారి దుర్గంధమైన వాసన వెదజల్లడంతో ఆ రహదారిపై ప్రయాణించే ప్రయాణికులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఆ గుంతలో ఇప్పటికే అనేకమంది ప్రయాణికులు అదుపుతప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలైన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. కొట్ల కుమ్మరించి పాఠశాల భవనాలు నిర్మించారు తప్పితే వాటిలో విద్యార్థులు ఉపయోగించే నీరు ప్రవహించే మార్గాన్ని చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఈ దుస్థితి ప్రయాణికులకు ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయమై గతంలో అనేకసార్లు పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన ఏటువంటి స్పందన కానరావడం లేదన్నారు. సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి ఏకలవ్య పాఠశాల నుండి ప్రవహించే నీరు ప్రాంతంలో కల్వర్టు నిర్మించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

**సమస్య పరిష్కరించకపోతే ఆందోళన చేపడతాం:**

కొయ్యూరు మండలం బాలలం లో నిర్మించిన ఏకలవ్య పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య ధోరణతో చోద్యం నుండి బాలారం వెళ్లే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ దుర్గంధ వాసనలో పీల్చుకుంటూ వెళ్ళవలసిన దయనీయ పరిస్థితి ఆ ప్రాంత ప్రజలకు ఏర్పడిందని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరు జిల్లా సిపిఐ కార్యదర్శి పుట్టక సత్యనారాయణ విమర్శించారు. ఇప్పటికే యాజమాన్యం అధికారులు దృష్టికి ఈ సమస్య తీసుకొ వెళ్లిన స్పందించకపోవడం సోషనీయమని అన్నారు. అయితే ఈ సమస్య సాధ్యమైనంత వరకు పరిష్కరించకపోతే బాలరం రహదారిని కలిసి



వచ్చే అన్ని పార్టీలతో పాటు ప్రజాసంఘాలు తోదిగ్బంధం చేస్తామని సత్యనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మార్కులతో పాటు నైతిక విలువలే

- విద్యార్థుల భవితకు పునాది
- మహిళా సాధికారతతోనే సమాజం, దేశం పురోగతి ఎమ్మెల్యే గణబాబు




**ములగాడ, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22::**మార్కులతో పాటు నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసానికి విద్యార్థులు ప్రాధాన్యం ఇవ్వాలని విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్. నాయు డు గణబాబు అన్నారు. మహిళా సాధికారత సాధించి నప్పుడే సమాజం, దేశం మరింత పురోగమిస్తాయని పేర్కొన్నారు.మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ మహిళా డిగ్రీ కళాశాల 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వ హించిన స్వర్ణోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థినులు, కళాశాల యాజమాన్యాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.గత ఐదు దశాబ్దాలుగా నాణ్యమైన విద్యతో పాటు సేవాభావం, నైతిక విలువలను విద్యార్థినుల్లో పెంపొందిస్తున్న సెయింట్ ఆన్స్ విద్యాసంస్థల సేవలు అభినందనీయమన్నారు. "మార్కులు కెరీర్‌ను ఇస్తే.. విలువలు జీవితానికి అర్థాన్ని ఇస్తాయి. విద్య జ్ఞానాన్ని అందిస్తే.ఉన్నత వ్యక్తిత్వం గౌరవాన్ని తెస్తుంది" అని అన్నారు.మహిళలు ఆత్మవిశ్వాసంతో తమను తాము బలో పేతం చేసుకోవాలని, ఎవరి మీద ఆధారపడకుండా జీవి తంలో ముందుకు సాగాలని గణబాబు సూచించారు. వైఫ ల్యాలకు భయపడకుండా వాటిని విజయానికి తొలి మెట్లుగా మలచుకోవాలని పిలుపునిచ్చారు.క్రమశిక్షణ, సమయపా లన, దయాగుణం, నాయకత్వ లక్షణాలను పెంపొందిం చడంలో మిషనరీ విద్యాసంస్థల పాత్ర విశిష్టమైనదని ఆయన పేర్కొన్నారు. తన విద్యాభ్యాసం కూడా ఇలాంటి వాతావర ణంలోనే సాగిందని గుర్తుచేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో సుపీరియర్ జనరల్ రెవ. సిస్టర్ పౌలిన్ అగస్టీన్, రెవ. సిస్టర్ షాలిని, కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ క్యాథరిన్, డీవీఈవో పి. ఉమారాణి, ఆర్ఐవో పి. మురళీధర్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థినులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

# నేడే ఎన్నికల పోలింగ్ కేంద్రముల ముసాయిదా జాబితా విడుదల




- అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు మూడు ముఖ్యమైన ప్రదేశాల్లో జాబితా విడుదల.
- ముంచంగిపుట్టు మండల అభివృద్ధి అధికారి, జిల్లా సహాయ ఎన్నికల అధికారి కే ధర్మారావు.

**ముంచంగిపుట్టు, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:.**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు ప్రకారం 23 ఆగస్టు 2026 న 2వ సాధారణ ఎన్నికల గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రముల ముసాయిదా జాబితాను అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయం నందు మూడు ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రచురణ చేస్తున్నట్లు ఎంపీడీవో మరియు జిల్లా సహాయ ఎన్నికల అధికారి కె ధర్మారావు పేర్కొన్నారు. శనివారం ఆయన విడుదల చేసిన ఓ ప్రకటన ప్రకారం.. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు స్వీకారణకు చివరి తేది 26 ఆగస్టు 2026. అభ్యంతరాలు పరిశీలన పిదప జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అల్లూరి సీతారామరాజు జిల్లా వారి ఆమోదం కొరకు 29 ఆగస్టు 2026 తేదీన పంపించడం జరుగుతుంది. అల్లూరి జిల్లా కలెక్టర్ ఆమోదంతో గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రముల తుది జాబితాను 31 ఆగస్టు 2026న అన్ని గ్రామ పంచాయతీలలో పైన తెల్పిన ప్రదేశాల్లో ప్రచురించడం జరుగుతుంది. మండలంలో 23 గ్రామ పంచాయతీలకు గాను 228 వార్డులుకు 228 పోలింగ్ కేంద్రముల ముసాయిదా జాబితా సిద్ధం చేసి పంచాయతీ అభివృద్ధి అధికారులకు అందజేయడమైనదని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ విషయంపై మండలంలో గల అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేసి మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం సమావేశం ఏర్పాటు చేశామని, సమావేశంలో టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, సిపిఎం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శి కొర్ర త్రినాథ్, తదితరులు పాల్గొనట్లు ఎంపీడీవో వెల్లడించారు.

# గోకవరం అధికారులరా మీ పరిపాలనకు హ్యాట్సాఫ్.. ఐదు కుటుంబాలకు దారి చూపండి




- కోర్ట్ ఆదేశాలు దిక్కరించి ఫెన్సిన్ ఆ....
- లేని కోర్టు ఆదేశాలు చూపిస్తూన్న జిల్లా పంచాయతీ అధికారులు.
- సూపరో సూపర్....బదిరెడ్డి రెడ్డియ్య ఆవేదన.






**గోకవరం (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22::-**తమ ఇంటికి వెళ్లేందు కు దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అదే గ్రామానికి చెందిన బదిరెడ్డి రెడ్డియ్య అలియాస్ రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు.సమస్య పరిష్కారం కోసం పలుమార్లు అధికారులను ఆశ్రయించినా న్యాయం జరగలేదని ఆరోపిస్తూ మీడియాను ఆశ్రయించారు దిగోకవరం ప్రెస్ క్లబ్ భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బదిరెడ్డి రాంబాబు మాట్లాడుతూ గోకవరం అధికారులరా మీ పరిపాలనకు హ్యాట్సాఫ్. ఐదు కుటుంబాలకు దారి చూపండి కోర్ట్ ఆదేశాలు దిక్కరించి ఫెన్సిన్ ఆ....లేని హైకోర్టు ఆదేశాలు చూపిస్తూన్న జిల్లా పంచాయతీ అధికారులు ఎండర్స్మెంట్ సూపరో సూపర్....బదిరెడ్డి రెడ్డియ్య ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారుల తీరును ఎండ గట్టారు.తంటికొండ గ్రామంలో తమ ఇంటికి వెళ్లే మార్గం ఆక్రమణకు గురైందని, వెంటనే ఆక్రమణ తొలగించి ఐదు కుటుంబాలకు రాకపోకలకు దారి కల్పించాలని కోరారు మంచినీటి చెరువుకు సంబంధించిన స్థలంలో ఆక్రమణ చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని ఆయన ఆరోపించారు.ఒక వ్యక్తి పలుకుబడితోనే జరుగుతుంది అని గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక అధికారులు సమస్యను పరిష్కరించకుండా నీరుగార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కోర్టు తీర్పులు తనకు అనుకూలంగా ఉన్నప్పటికీ అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రాంబాబు తెలిపారు. నకిలీ పత్రాలతో ఆక్రమణకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, ఇందుకు సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.
ఐదు కుటుంబాల రాకపోకలకు మార్గం కల్పించేలా ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని రాంబాబు కోరారు. ఈ అధికారుల దౌర్జన్యం పై కోర్ట్ దిక్కారంగా పరిగనించి పిటిషన్ వేస్తానని బదిరెడ్డి రెడ్డియ్య అన్నారు. అసలు ఆ భూమి ఎవరిది? ఆ భూమి సర్వే నెంబర్ ఎంత వారికి ఆ భూమి ఎలా వచ్చింది ? ఇప్పుడు ఎవరు స్వాధీనంలో ఉంది దీనికి సంబంధించి మొత్తం రికార్డ్ అంతా నా దగ్గర ఉందని 100 గజాల స్థలాన్ని 196 గజాలుగా ఎలా చూపిస్తున్నారని ఈ అధికారులకు అర్థం కావడం లేదా అంటూ ఆయన ప్రశ్నించాడు. ఇది ప్రభుత్వ భూమి అనే గతంలో మండల సర్వే స్పష్టంగా సర్వే చేసి ఎఫ్ఎం తో సహా రిపోర్టు ఇచ్చాడని దాన్ని చూపిస్తున్న ప్రస్తుత అధికారులు మాకు ఆ రిపోర్టు లతో సంబంధం లేదు మా ఇష్టం వచ్చినట్లు చేస్తామంటూ దౌర్జన్యంగా పోలీసులను పెట్టి ఆక్రమణ దారులకు వత్తాసు పలకడం ఏమిటని ఆయన ప్రశ్నించ్చాడు. రెవెన్యూ అధికారులకు ఇది రెవిన్యూ భూమా యాజమాన్యపు బొమ్మ పంచాయితీ భూమా నీటిపారుదల శాఖ భూమా అనేది తెలియజేయాలి కదా అలాంటి వ్యక్తులు ఏం చేస్తున్నారని రెండు పర్యాయాలు కోట్లు తమకు అనుకూలంగా తీర్పులు ఇచ్చిన ఆ తీర్పును లెక్కచేయకుండా జిల్లా పంచాయతీ అధికారులు తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వడం పైన కూడా కోర్టుదిక్కర నేరంగా పరిగణించాలని హైకోర్టు ఆదేశాలు అన్నట్లు తప్పుడు రిపోర్టు చూపిస్తున్నట్లు అనుమానంగా ఉందని ఈ అనుమానం అవునా కాదా అనేది హైకోర్టులోనే నిర్ధారణ చేసుకుంటానని ఒకవేళ అది తప్పుడు రిపోర్టు అయితే అలాంటి రిపోర్ట్ ఇచ్చిన అధికారుల్ని సస్పెండ్ చేయాలని ఒకవేళ నేను వాదిస్తున్న వాదనలో తప్పు ఉంటే నాకు ఇక్కడ ఉన్న జిరాయితీ భూమిని కూడా ప్రభుత్వానికి ఇవ్వడానికి సిద్ధమని సవాలు విసిరాడు.

# బీసీలను కించపరిచిన దాడిశెట్టి రాజా క్షమాపణ చెప్పాలి

**ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్**



**రాజమహేంద్రవరం, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:**వైసిపి నాయకుడు రాజా దాడిశెట్టి రాజా బీసీలపై అనుచితంగా మాట్లాడి కించపరిచిన విధానంపై బీసీలకు క్షమాపణ చెప్పాలని
ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, ఆంధ్ర ప్రదేశ్ యాదవ సంఘం సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బి సి నాయకులు అంకం గోపి, మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్, మరి కుర్తి రవి యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడారు.
ఈ సందర్భంగా అంకం గోపి మాట్లాడుతూ , రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న బీసీల మనోభావాలను దెబ్బతీసే విధంగా దాడిశెట్టి రాజా మాట్లాడాన్ని ఖండిస్తున్నామన్నారు. నిన్న మొన్నటి వరకు కొల్లి మురళి, కొల్లి శ్రీను, కుటుంబాలను అనుచరులుగా తెప్పించుకొని చేసుకొని లబ్ధి పొందిన రాజా రాజకీయాల్లో స్వతంత్రంగా ఎదుగుతున్న వారిపై అనుచితంగా మాట్లాడటం సరికాదన్నారు. దాడిశెట్టి బేషరత్తుగా కొల్లి మురళి కుటుంబానికి క్షమాపణ చెప్పాలని లేనియెడల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెద్ద ఎత్తున బీసీలు ఉద్యమానికి సంసిద్ధంగా ఉన్నారన్నారు. నరేష్ యాదవ్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి లో ఉన్నంతకాలం కొల్లి మురళి కుటుంబానికి దాడిశెట్టి రాజాకు సత్సంబంధాలు ఉండేవని ఇటీవల స్వతంత్రంగా కొల్లి మురళి మాజీ ముఖ్యమంత్రి జగన్ కలవడం తో దాడిశెట్టి రాజా అతనిపై కక్ష పెంచుకొని అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు. నియోజకవర్గంలో బీసీల పట్ల రాజాకు గౌరవభావం లేదని కొల్లి మురళి కుటుంబానికి క్షమాపణ చెప్పకపోతే వచ్చే ఎన్నికల్లో రాజాకు బీసీలు గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఒకటి రెండు రోజుల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం తలపెడతామన్నారు.
రవి యాదవ్ మాట్లాడుతూ రాజకీయాల్లో కులమతాలతీతంగా వ్యవహరించాల్సిన దాడిశెట్టి రాజా ఒక బీసీ సామాజిక వర్గం పట్ల అనుచితంగా మాట్లాడటం బీసీల మనోభావాలు మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. క్షమాపణ చెప్పాలని లేదంటే దాడిశెట్టి ఇంటిని ముట్టడిస్తామన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు కందిరెల్లి సత్యనారాయణ , సూరారపు శ్రీను, కందిరెల్లి సత్తిబాబు, కొత్తల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రకటన నేడు

**ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు**



**గూడెంకొత్తవీధి, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:**పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రకటన కార్యక్రమాన్ని ఆదివారం అన్ని పంచాయతీ కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు గూడెంకొత్తవీధి ఎంపీడీవో బీహెచ్‌వీ రమణబాబు తెలిపారు.పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సంబంధిత సచివాలయాల్లో పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ఆయా పంచాయతీల పరిధిలో పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. ముసాయిదా జాబితాపై ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతరులు తమ అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే ఈ నెల 26వ తేదీలోపు ఎంపీడీవోకు తెలియజేయాలని సూచించారు.ప్రజల నుంచి అందే అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి అవసరమైన సవరణలు చేపట్టనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కాబట్టి ముసాయిదా ప్రకటన కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, పెద్దలు పాల్గొని పోలింగ్ కేంద్రాలపై తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన కోరారు.

## రంపయర్రంపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చిన షేక్ మగ్దూం రఫీ




**గోకవరం (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22:-** తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మగ్దూం రఫీ ఆర్థిక సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచినీటి సమస్యను గుర్తించి పరిస్కరించారు. షేక్ మగ్దూం రఫీ తన సొంత డబ్బులు వెచ్చించి వేయించిన మంచినీటి కుళాయిలు ను తెలుగుదేశం పార్టీ నాయకులు సూరంపాలెం ప్రాజెక్ట్ ఛైర్మన్ ఉంగరాల రాము చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.మంచినీటి కుళాయిలు ఓపెన్ చేయటం జరిగింది. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు సత్యం వెంకటేశ్వరరావు (పెద్దబ్బులు)నారా ప్రసాద్,తాజా మాజీ సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు కె అబ్బులు,ఉపాధ్యాయలు పెడిరెడ్ల రాజు,కె లక్ష్మీ నారాయణ,డి కిరణ్ బాబు,పీడీ రామకృష్ణ,పి సుబ్బారావు మొదలగువారు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి సమరిటన్స్ ఫర్ ది నేషన్ తోడ్పాటు






**చింతూరు, (పబ్లిక్ వ్యూ) ఆగస్టు 22::** గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో సమరిటన్స్ ఫర్ ది నేషన్ సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమంలో భాగంగా చింతూరు మండలం లచ్చిగూడెం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను రూ.2 లక్షల వ్యయంతో పునరుద్ధరించారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రెండు మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్ పనులు, తరగతి గదుల మరమ్మతులు, పెయింటింగ్‌తో పాటు విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా గోడలపై విద్యా సంబంధిత చిత్రలేఖనాలు ఏర్పాటు చేశారు. దీంతో పాఠశాలకు మరింత ఆకర్షణీయమైన, సౌకర్యవంతమైన విద్యా వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కీర్తి, గ్రామస్థులు, సమరిటన్స్ ఫర్ ది నేషన్ వ్యవస్థాపకులు పి. రామ్ కుమార్, సంస్థ బృంద సభ్యులు దామోదర్, చంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పి. రామ్ కుమార్ మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తుకు మంచి విద్యా వాతావరణం బలమైన పునాది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడవచ్చు. ఈ లక్ష్యంతో మా సంస్థ నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుంది అని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా సౌకర్యాల అభివృద్ధికి సమరిటన్స్ ఫర్ ది నేషన్ చేస్తున్న కృషిని గ్రామస్థులు అభినందించారు.

# లోకల్ పోరులో వైసీపీ



**పబ్లిక్ వ్యూ డెస్క్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత ఆసక్తికరంగా మారాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశాల్లో పార్టీ కేడర్‌కు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులకు అత్యంత స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎక్కడా ఏకగ్రీవాలకు తావివ్వకూడదు, ప్రతి స్థానంలోనూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విధిగా బరిలో నిలబడి గట్టి పోటీ ఇవ్వాలి అని ఆదేశించారు. అయితే, 2021 స్థానిక ఎన్నికల్లో వేలాది పంచాయతీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలను ఏకగ్రీవం చేసుకుని రికార్డు సృష్టించిన వైఎస్సార్‌సీపీ.. ఇవాళ ఏకగ్రీవాలు వద్దే వద్దు, పోటీ పడాల్సిందే అని పట్టుబట్టడం వెనుక కీలక రాజకీయ వ్యూహం ఉంది. గతంలో తమకు కలిసివచ్చిన ఏకగ్రీవ సూత్రాన్ని జగన్ ఇప్పుడు తీవ్రంగా వ్యతిరేకించడం వెనుక ప్రధానంగా కేడర్ నైతిక స్థైర్యం దెబ్బతిందనే ఆందోళన కనిపిస్తోంది. 2024 శాసనసభ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితమై దారుణ ఓటమిని చవిచూసిన తర్వాత, క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నేతలు, గ్రామస్థాయి కార్యకర్తలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. ఇప్పుడు అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి హవా నడుస్తోంది. ఈ పరిస్థితుల్లో పంచాయతీ లేదా మండల స్థాయిల్లో ఎన్నికలు వస్తే, అధికార పక్షం బెదిరింపులకో లేక ప్రలోభాలకో లొంగిపోయి వైఎస్సార్‌సీపీ నాయకులు నామినేషన్లు కూడా వేయకుండా వెనక్కి తగ్గుతారని జగన్ బలంగా సందేహిస్తున్నారు. బరిలోనే నిలబడకుండా ఏకగ్రీవాలకు సహకరిస్తే, అది పార్టీ క్షేత్రస్థాయి వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందనే సంకేతాన్ని ప్రజల్లోకి తీసుకెళుతుందనేది ఆయన భయం.పార్టీ ద్వితీయ శ్రేణి నేతలు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున కూటమి వైపు లేదా అధికార టీడీపీ వైపు వలస వెళ్తారనే ఆందోళన. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయకపోతే, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులు తమ వ్యాపారాలు, కాంట్రాక్టులు, లేదా స్థానిక ఉనికిని కాపాడుకోవడానికి అధికార పార్టీతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకునే ప్రమాదం ఉంది. ఒకసారి స్థానిక నేతలు టీడీపీతో కరచాలనం చేస్తే, వారితో పాటు కింద ఉన్న సాంప్రదాయ ఓటు బ్యాంకు కూడా చేజారిపోతుంది. ఈ రకమైన గ్రౌండ్ లెవెల్ మెల్ట్‌డౌన్ నిరోధించాలంటే.. వారిని బలవంతంగానైనా పోలింగ్ బరిలో నిలబెట్టి, పార్టీ రంగు పులుముకునేలా చేయడం తప్ప జగన్‌కు వేరే మార్గం కనిపించడం లేదు.అంతేకాకుండా, ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో గనుక వైఎస్సార్‌సీపీ పోటీకి దూరంగా ఉండి లేదా నామమాత్రపు ప్రదర్శన ఇస్తే, దాని ప్రభావం రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి కోలుకోలేని దెబ్బగా మారుతుందని జగన్ మోహన్ రెడ్డి భావిస్తున్నారు. సాధారణంగా లోకల్ బాడీ ఎన్నికల్లో వచ్చే ఫలితాలు, అక్కడ నిలబడే అభ్యర్థుల పోరాట పటిమపైనే తదుపరి అసెంబ్లీ ఎన్నికల పునాది ఆధారపడి ఉంటుంది. పోటీ లేకుండా స్థానాలను కూటమికి అప్పగిస్తే, వైఎస్సార్‌సీపీ పని అయిపోయింది అనే నరేటివ్ ప్రజల్లోకి బలంగా వెళుతుంది. దీన్ని తిప్పికొట్టడానికే, ఏకగ్రీవాలను పూర్తిగా నిషేధించి, ప్రతి వార్డు, ప్రతి పంచాయతీలోనూ పోటీ వాతావరణాన్ని రగిల్చేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు.సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని, అధికార పార్టీ దాడిని, పోలీసు కేసులను తట్టుకుని పోటీ చేయడానికి చాలామంది వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్ధంగా లేరన్న ప్రచారం జరుగుతోంది. గతంలో మాకు అధికారం ఉన్నప్పుడు ఏకగ్రీవాల పేరుతో ఇతరులను పోటీ చేయనివ్వలేదు.. ఇప్పుడు మేము పోటీ చేస్తామంటే కూటమి నేతలు ఊరుకుంటారా.. పైగా పార్టీ నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందనప్పుడు మేము ఎందుకు జైలు పాలవ్వాలి అని కొందరు స్థానిక నాయకులు అంతర్గత సంభాషణల్లో ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ స్థానిక సమరంలో వైఎస్సార్‌సీపీ ఏమేరకు నిలబడి పోరాడుతుందో, లేక జగన్ భయపడినట్లే కూటమి ఏకపక్ష విజయ సాధన వైపు దూసుకుపోతుందో వేచి చూడాల్సిందే!

# లోకల్ పోల్స్ కోసం జనసేన ప్లాన్

**పబ్లిక్ వ్యూ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పార్టీ నాయకత్వానికి, ఎమ్మెల్యేలకు అత్యంత స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో పాల్గొన్న ఆయన, స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన వ్యూహం కేవలం ఆ ఎన్నికలకే వర్తిస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం అదే ఫార్ములా ఉండబోదని తేల్చిచెప్పారు. ప్రాంతాలవారీ రాజకీయ, సామాజిక సమీకరణాల ఆధారంగా జనసేన వ్యూహం స్వతంత్రంగా, ప్రభావశీలంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఐదేళ్ల పాటు పార్టీ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన జనసైనికులు, వీర మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేలా రాబోయే స్థానిక ఎన్నికల్లో అడుగులు వేయాలని పవన్ పిలుపునిచ్చారు. 2021 స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అరాచకాలను ఎదిరించి జనసేన కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డ విషయాన్ని, అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి చారిత్రాత్మక విజయానికి క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు చేసిన అసమాన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. పార్టీ కోసం నిలబడిన ప్రతి కార్యకర్త రాజకీయ బలోపేతమే లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనకు మెరుగైన అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.స్థానిక ఎన్నికల విధివిధానాల రూపకల్పన కోసం 9 నుంచి 11 మంది ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు అధినేత ప్రకటించారు. నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, జనసేన పోటీ చేయడానికి తగిన స్థానాలు, పట్టున్న ప్రాంతాలను గుర్తించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో జనసేన శ్రేణుల మనోభావాలు, స్థానిక రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపికపై నిర్ణయాలు ఉంటాయని తెలిపారు.ఇదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో కూటమి ధర్మానికి భిన్నంగా జరుగుతున్న పరిణామాలు, జనసేన శ్రేణుల అసంతృప్తిపై సమావేశంలో ఎమ్మెల్యేలు పార్టీ చీఫ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పవన్.. కార్యకర్తల మనోభావాలు, అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమి ఐక్యతను కాపాడుకుంటూనే, జనసేన బలం ఉన్న ప్రతిచోటా గౌరవప్రదమైన ప్రాతినిధ్యం దక్కేలా చూస్తామని, రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన తన సత్తా చాటుతుందని పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపారు.

జనసేన కేడర లో కొత్త జోష్

జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. ఈసారి రాజీ పడకూడదని నిర్ణయించుకున్నట్లు ఆయన మాటలను బట్టి తెలుస్తోంది. కూటమిలో పొత్తుకు భంగం కలగకుండా, తమకు నష్టం జరగకుండా స్థానాలను తీసుకోవాలని పవన్ కల్యాణ్ నిర్ణయించుకున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఇదే అభిప్రాయాన్ని త్వరలో చంద్రబాబు నాయుడు ముందు కూడా ఉంచనున్నారు. శాసనసభ ఎన్నికల తరహాలో తమ పార్టీకి తక్కువ స్థానాలు ఇవ్వాలన్న ఆలోచన ఉంటే వాటిని సరిచేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించనున్నారు. ఈ మేరకు జనసేన పార్టీ ఎమ్మెల్యేలకు పవన్ కల్యాణ్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. 21 స్థానాల్లో పోటీ చేయడం అనేది అప్పటి పరిస్థితుల వరకే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో సార్వత్రిక ఎన్నికల వ్యూహం వర్తించదు.. జనసైనికులు, వీర మహిళల ఆత్మగౌరవం కాపాడుతామని పవన్ కల్యాణ్ అనడం చర్చనీయాంశమైంది.. త్వరలోనే కమిటీలను నియమించి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని కూడా పవన్ నిర్ణయించారు. జనసేన శాసనసభ పక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై లోతుగా చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికుల పోరాట స్ఫూర్తిని కొనసాగించేలా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ముందుకు తీసుకువెళ్తామని పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలకు చెప్పారు. నేడు కేరళం కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లనున్నారు. నేటి నుంచి 20 రోజులపాటు కేరళంలోని ప్రకృతి వైద్య చికిత్సా కేంద్రంలో ఉండనున్న పవన్ చికిత్స చేయించుకోనున్నారు. తరచూ అనారోగ్యానికి గురవుతున్న పవన్ కల్యాణ్ 20 రోజుల పాటు వైద్య శిబిరంలో పవన్ కల్యాణ్ చికిత్సను చేయించుకోనున్నారు. కేరళం నుంచి వచ్చిన వెంటనే చంద్రబాబుతో సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై చర్చించనున్నారు. జనసేనకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముప్పయి శాతం స్థానాలను దక్కేలా అవసరమైతే టీడీపీ పై వత్తిడి తేవాలని కూడా నిర్ణయించుకున్నారు. గత కొంతకాలంగా పవన్ కల్యాణ్ ముఖ్యమైన సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. రాజధాని అమరావతిలో సీడ్ యాక్సెస్ ప్రారంభోత్సవానికి రాలేదు. మంత్రి వర్గ సమావేశానికి రాలేదు. అసెంబ్లీ సమావేశాలకు చివరి రోజు హాజరై తన శాఖకు చెందిన బిల్లులు సభలో ప్రవేశ పెట్టి వెళ్లిపోయారు. టచ్ మి నాట్ గా ఉండటానికి తన అసంతృప్తి టీడీపీ నాయకత్వానికి తెలియజేయడానికేనని అంటున్నారు. మరి పవన్ కల్యాణ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని సీట్లు సాధిస్తారన్నది చూడాల్సి ఉంది.

# తిరుమల అడవుల్లో రోబోట్ నిఘా

**పబ్లిక్ వ్యూ డెస్క్:** తిరుమల కొండల్లో భక్తుల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇస్తూ టీటీడీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటోంది. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల కదలికలను ముందుగానే గుర్తించి, ప్రమాదం ఏర్పడే అవకాశాలను తగ్గించేందుకు ఆధునిక రోబోట్‌ను ఉపయోగించే అవకాశాలను పరిశీలిస్తోంది. ముఖ్యంగా మనుషులు వెళ్లడం కష్టంగా ఉండే ప్రాంతాల్లో ఈ పరికరం ద్వారా నిఘా పెట్టడం వల్ల అటవీ, భద్రతా సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి పద్మావతి అతిథిగృహం వద్ద రోబోట్ డాగ్ పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులతో కలిసి దాని సామర్థ్యాలను తెలుసుకున్నారు. అడవుల్లో చిరుతలు, ఇతర జంతువుల సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో దీనిని ఎలా వినియోగించవచ్చనే అంశంపై వివరాలు సేకరించారు. భక్తులు ప్రయాణించే మార్గాలకు సమీపంలో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఇది ఎంతవరకు సహాయపడుతుందనే దానిపై కూడా చర్చించారు.ఈ నాలుగు కాళ్ల రోబోట్‌లో అనేక ఆధునిక పరికరాలు ఉన్నాయి. సాధారణ కెమెరాతో పాటు థర్మల్ ఇమేజింగ్ కెమెరా, 360 డిగ్రీల లైడార్, వివిధ రకాల సెన్సార్లు ఇందులో అమర్చారు. కృత్రిమ మేధ సాంకేతికతను కూడా ఉపయోగిస్తున్నారు. దీంతో వెలుతురు తక్కువగా ఉన్న సమయంలోనూ పరిసరాలను పరిశీలించే అవకాశం ఉంటుంది. పొగమంచు లేదా చీకటి వంటి పరిస్థితుల్లో కూడా కదులుతున్న జీవులు, మనుషులు, వాహనాలను గుర్తించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది.రోబోట్ సేకరించే సమాచారాన్ని కృత్రిమ మేధ ద్వారా విశ్లేషించి వివిధ వస్తువులు, జీవులను ప్రత్యేకంగా గుర్తించేలా రూపొందించారు. ఉదాహరణకు పెద్ద జంతువు కనిపిస్తే దాన్ని మనిషి లేదా వాహనంతో కలిపి చూడకుండా ప్రత్యేకంగా గుర్తించే సామర్థ్యం ఉంటుంది. ప్రమాదకరమైన ప్రాంతంలో వన్యప్రాణి కదలిక గుర్తించినప్పుడు దాని స్థానాన్ని ఆధారంగా చేసుకుని సంబంధిత సిబ్బందికి హెచ్చరికలు పంపే విధానాన్ని కూడా పరిశీలిస్తున్నారు.అలిపిరి నుంచి తిరుమలకు వెళ్లే కాలిబాటకు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతాల్లో ఈ సాంకేతికత ప్రత్యేకంగా ఉపయోగపడే అవకాశం ఉంది. ఈ మార్గంలో భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో వన్యప్రాణుల సంచారంపై ముందస్తు సమాచారం ఉంటే అప్రమత్త చర్యలు తీసుకోవచ్చు. అవసరమైతే భక్తులను సురక్షిత ప్రాంతాలకు మళ్లించడం, గస్తీ బృందాలను వెంటనే పంపడం వంటి చర్యలకు అవకాశం ఉంటుంది.అంతేకాకుండా రోబోట్ ద్వారా లభించే వీడియోలు, థర్మల్ దృశ్యాలు, ఇతర సమాచారాన్ని భద్రపరచి విశ్లేషిస్తే వన్యప్రాణులు ఏ ప్రాంతాల్లో, ఏ సమయాల్లో ఎక్కువగా సంచరిస్తున్నాయో తెలుసుకోవచ్చు. ఈ వివరాల ఆధారంగా అటవీ, విజిలెన్స్, భద్రతా విభాగాలు తమ గస్తీని మరింత సమర్థంగా నిర్వహించగలవు. భక్తుల రక్షణతో పాటు సిబ్బంది ప్రాణాలకు ప్రమాదం తగ్గించడం కూడా ఈ విధానం ద్వారా సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు.తిరుమల వంటి సున్నితమైన అటవీ ప్రాంతంలో సంప్రదాయ నిఘాకు ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా టీటీడీ ముందడుగు వేస్తోంది. ఈ ప్రయోగం విజయవంతమైతే భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి రోబోటిక్ నిఘా వ్యవస్థలను వినియోగించే అవకాశం ఉంది.

## లోకల్ ఎన్నికలు కొంపముంచాతాయా? ఏంటి?

**పబ్లిక్ వ్యూ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకంతో పాటు ఎంతో సవాల్ గా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు గ్రామం నుంచి మున్సిపల్ స్థాయి వరకు పార్టీ యంత్రాగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుంది. కార్యకర్తల్లో ఎన్నికలకు ముందు ఉత్సాహం లేదు. పదవులు లేవు. వారికి సరైన పనులు దక్కడం లేదు. ఇప్పటికీ అనేక నియోజకవర్గాల్లో వైసీపీ నేతలదే పెత్తనమని కార్యకర్తల నుంచి ద్వితీయ శ్రేణి నేతల వరకూ భావిస్తున్నారు. వీరు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత మేరకు కమిట్ మెంట్ తో పనిచేస్తారన్నది మాత్రం లోలోపల పార్టీ నేతలకు కూడా సందేహంగానే కనిపిస్తుంది.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు ఒకలా... వచ్చిన తర్వాత మరొకలా వ్యవహరిస్తుంది. గత సాధారణ ఎన్నికల్లో ప్రాణాలకు తెగించి పోలింగ్ కేంద్రాల వద్ద కార్యకర్తలు పోరాడారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా పార్టీ అగ్రనాయకత్వం హెచ్చరికలు చేస్తున్నా అత్యధిక సంఖ్యలో ఉన్న టీడీపీ శాసనసభ్యులు తమకు ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చే వారికే పనులు కట్టబెడుతున్నారు కానీ, పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తల కష్టాన్ని మాత్రం గుర్తించడం లేదన్న అభిప్రాయం ఉంది. అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు ఒరిగిన ప్రయోజనమేమీ లేదని బహిరంగంగానే పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా వాపోతున్నారు. కానీ వారి గోడును మాత్రం పట్టించుకోవడం లేదు. కూటమి నేతల మధ్య సయోధ్య లేకపోవడం కూడా మరొక తలనొప్పిగా తయారు కావచ్చు.. మరొకవైపు ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలను కూడా చూసీ చూడనట్లు పార్టీ నాయకత్వం వదిలేస్తుండటాన్ని కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారు. టీడీపీకి బూత్ లెవెల్ లో భారీ బలగం ఉన్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత మేరకు కసి తీరా పనిచేస్తుందన్నది మాత్రం సందేహంగానే ఉంది. మరొకవైపు ప్రత్యక్ష ఎన్నికల విధానం కూడా పార్టీకి నష్టం తెచ్చి పెడుతుందని అంటున్నారు. బీసీ నినాదం ఎత్తుకున్నా అవి న్యాయస్థానాలు ఎంత మేరకు అంగీకిరిస్తాయన్నది కూడా అనుమానమే. ఇప్పటికే రిజర్వేషన్లపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు చూస్తే 34 శాతం బీసీ రిజర్వేషన్లతో ఈ ఎన్నికలకు వెళ్లే అవకాశాలు కనిపించడం ల్లు. స్థానిక సంస్థల్లో 34శాతం బీసీ రిజర్వేషన్ల అమలును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికీ, న్యాయపరమైన చిక్కులు రాకుండా ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వానికి పెద్ద సవాల్. అయితే 16వ ఆర్థిక సంఘం నిధులను పొందడానికి, సకాలంలో స్థానిక సంస్థల పాలనను పునరుద్ధరించడం కోసం ఎన్నికలు నిర్వహించడం అవసరం. అందుకే స్థానిక సంస్థల ఎన్నికలు టీడీపీకి ఛాలెంజ్ అనే చెప్పాలి.

## శ్రావణమాసంతో పూజ వస్తువుల ధర రెట్టింపు

**పబ్లిక్ వ్యూ డెస్క్:** శ్రావణ మాసం వచ్చిందంటే ప్రతి ఇల్లూ కళకళలాడిపోతుంది. పూజలు, వ్రతాలతో లక్ష్మీ కళ ఉట్టిపడుతుంది.హిందువులకు శ్రావణ మాసం వచ్చిందంటే పండగ వాతావరణమే. మహిళలు తాము ముస్తాబవ్వడమే కాకుండా ఇంటిని కూడా చూడచక్కని విధంగా అలంకరిస్తారు. దాంతో ప్రతి శుభకార్యంలో తప్పక కావాల్సిన తమలపాకు ధరకు రెక్కలు వచ్చాయి. ప్రతీ తాంబూలంలోనూ తమలపాకే ముఖ్యం. తమలపాకు లేనిదే ఏ శుభకార్యం కూడా జరగదు. దాంతో తమలపాకుతో పాటు అరటిపళ్లు, కొబ్బరి కాయలు, పూల రేట్లకు రెక్కలు వచ్చాయి.రాష్ట్రంలో ఎక్కువగా ఉన్న చింతలపూడి, మాచవరం, ములుకుదురు ప్రాంతాల్లో తమలపాకు తోటలు ఉన్నాయి. రైతు వద్ద తక్కువకే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు.. తమ కొట్లల్లో మాత్రం భారీగా అమ్మేస్తున్నారు. ఎందుకంటే పండగ సీజన్‌లో తమలపాకుకు ఉన్న డిమాండ్ అలాంటిది. రైతు వద్ద 150 ఆకుల కట్టను రూ. 16కు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు.. విడిగా ప్రజలకు మాత్రం ఒక్కొక్కటి రూపాయి చొప్పున విక్రయిస్తున్నారు. మంగళగిరి ప్రాంతంలో అయితే 30 ఆకులను రూ. 50 వరకు వసూలు చేస్తున్నారు.తమలపాకుతో పాటు కొబ్బరి కాయలు కూడా భారీగా పెరిగాయి. శ్రావణ మాసానికి ముందు కొబ్బరి కాయ సైజును బట్టి రూ. 15 నుంచి రూ. 35 మధ్య అమ్మేవారు. ప్రస్తుతం మీడియం సైజు కాయ ధరే రూ. 50 ఉంది. అరటి పళ్లు కూడా గతంలో డజను రూ. 40 నుంచి రూ. 60 వరకు అమ్మేవారు. ఇప్పుడు అదే అరటి కాయ ప్రాంతాన్ని బట్టి పెరిగిపోయింది. యావరేజ్‌గా రూ. 80 నుంచి రూ. 100 వరకు అమ్మేస్తున్నారు.వర్షాభావ పరిస్థితుల్లో పూలకు మంచి డిమాండ్ పెరిగింది. వర్షాలు సరిగా లేకపోవడంతో కాల్వల కింద, బోర్ల కింద పండిస్తూ భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. గతంలో రూ. 200 లోపే ఉండే చిట్టి గులాబీలు ఇప్పుడు రూ. 350 నుంచి రూ. 400 వరకు అమ్ముతున్నారు. చామంతులు రూ. 150 ఉంటే ఇప్పుడు రూ. 350 పెరిగింది. బంతి పూలు కిలో రూ. 30 ఉంటే రూ. 70కి పెరిగాయి. మొత్తానికి శ్రావణమాసంలో పూజలకు ఉపయోగించే సామగ్రి సామాన్యుడి నడ్డి విరుస్తుంది.

# ఎప్పూడూ ఆ నియోజకవర్గం రాజకీయమే

**పబ్లిక్ వ్యూ డెస్క్:** రాష్ట్రంలో వైసీపీ వర్సెస్ టీడీపీ, జనసేన అనేలా చాలా నియోజకవర్గాలు ఉన్నాయి. కానీ, ఓ నియోజకవర్గంలో మాత్రం 'అంతకుమించి' అన్నట్టుగా ఇరు పక్షాల మధ్య ముఖ్యంగా స్థానిక నేతల మధ్య రాజకీయాలు రగులుతున్నాయి. నానాటికీ ఈ రాజకీయ వ్యూహాలు.. పెరుగుతూనే ఉన్నాయి. అదే...ఉమ్మడి అనంతపురం జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గం. ఇక్కడ జేసీ వర్సెస్ పెద్దారెడ్డి మధ్య రాజకీయాలు నిరంతరం నిప్పులు చెరుగుతూనే ఉన్నాయి ఇతర నియోజకవర్గాల్లోనూ వైసీపీ వర్సెస్ టీడీపీ అన్నట్టుగా రాజకీయాలు ఉన్నప్పటికీ.. ఇక్కడ మరింత భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. వైసీపీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని నియోజకవర్గంలోకి రాకుండా అడ్డుకుంటామని.. ఆయన నియోజకవర్గంలో అడుగు పెట్టేది కూడా లేదని శపథం చేసిన టీడీపీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి అలానే వ్యవహరిస్తున్నారు. గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో రగులుతున్న ఏకైక నియోజకవ ర్గం కూడా ఇదే కావడం గమనార్హం... నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ఎక్కడైనా ఉంటుంది. తాడిపత్రిలో మాత్రం రాజకీయాలకు ఇస్తున్న ప్రాధాన్యం వైసీపీ హయాంలోను.. ప్రస్తుత కూటమి హయాంలోనూ అభివృద్ధిని మించి ఉంటోందన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. యువ ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నా.. రాజకీయంగా జేసే వేస్తున్న అడుగుల కారణంగా.. అభివృద్ధిపై పెద్దగా చర్చ జరగడం లేదు. గత వైసీపీ దెబ్బతిన్నది కూడా ఇక్కడే. ముందుగా అభివృద్ధిపై ప్రచారం ఎక్కువగా ఉంటే.. అది అల్టిమేట్‌గా పార్టీలకు కలిసి వస్తుంది. అన్నట్టుగా తాడిపత్రి నియోజకవర్గం మారిపోవడం గమనార్హం. సహజంగా ఎన్ని కలకు ముందు రాజకీయాలు ఉంటాయి. కానీ, వైసీపీ వర్సెస్ టీడీపీ మధ్య ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యేల మధ్య వ్యక్తిగత అంశాలు ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయి. దీనిని ప్రజలు ఎలా రిసీవ్ చేసుకుంటారు? అనే అంశంపైనే తాడిపత్రి నియోజకవర్గం భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. అంతకు మించి.. వ్యక్తిగత దూకుడును ప్రజలు అర్థం చేసుకుంటారా.. లేదా? అనేది చూడాలి. ప్రస్తుతం అయితే.. జేసీ హవా ఓ రేంజ్ లో సాగుతోందన్నది వాస్తవం.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**పబ్లిక్ వ్యూ డెస్క్:** రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఖజాగూడ ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ వద్ద డివైడర్ను బైకు ఢీకొట్టింది. ఘటనలో ఒక్కరు దుర్మరణం పాలయ్యారు. ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఖజాగూడ నుండి అంజయ్య నగర్ వైపు వెళ్తుండగా, కేర్ =జు హాస్పిటల్ మెయిన్ రోడ్డు మలుపు వద్ద ప్రమాదం జరిగింది. బైక్పై వెళ్తున్న ముగ్గురు యువకులు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించారు. వెనుక కూర్చున్న అబ్బాస్ సిద్ధిక్ (25) అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్ నడుపుతున్న సహస్ర ఛటోపాధ్యాయ (25), అభిజిత్ సింగ్ (25)లకు తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితులను తక్షణమే కేర్ హాస్పిటల్కు తరలించి చికిత్స అందిస్తున్నారు. రాయదుర్గం పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# కోచ్ లేడని సరూర్ నగర్ స్టేడియం ముందు అందోళన

**పబ్లిక్ వ్యూ డెస్క్:** ఎల్ బి నగర్ లోని సరూ నగర్ ఇండోర్ స్టేడియం ముందు పేరెంట్స్ ఆందోళన కి దిగారు. 3 నేలలుగా క్రికెట్ కోచ్ రావడంలేదాంటూ ఆరోపోస్తూ ఆందోళనకి దిగారు. వెంటనే కొత్త క్రికెట్ కోచ్ ను ఏర్పాటు చేయాలనీ,డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఒకవైపు క్రీడాకారులు ఒలంపిక్ ఆడాలంటూ చెప్తుంటే ఇక్కడ మాత్రం క్రికెట్ కోచ్ లేకుండా మూడు నెలలు కాలయాపన చేస్తున్నారని తమ భవిష్యత్ పాడు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.క్రికెట్ కిట్ లు ఉన్న తమకి ఇవ్వడం లేదని జిల్లా కలెక్టర్ కి కూడా పిర్యాదు చేశామని తెలిపారు.తమకి వెంటనే క్రికెట్ కోచ్ నియమించాలని డిమాండ్ చేశారు.



షామా సికిందర్ అద్భుతమైన డెనిమ్ లుక్



## జెట్ స్పీడ్‌లో ప్రజెట్ స్పీడ్‌లో ప్రభాస్ లైనప్ - హను రాఘవపూడితో మరో క్రేజీ ప్రాజెక్ట్!

ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్ వరుస ప్రాజెక్ట్‌లతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నారు. ఒకవైపు గ్లోబల్ ప్రాజెక్ట్‌లు చేస్తూనే.. మరోవైపు యువ దర్శకులతో ప్రయోగాత్మక చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ఇప్పటికే పలు భారీ బడ్జెట్ సినిమాలతో బిజీగా ఉన్న ప్రభాస్ షెడ్యూల్‌లో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేరనుందనే వార్తలు టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తోన్న -ఫౌజీ- షూటింగ్ చివరి దశకు చేరుకున్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ వార్ డ్రామాపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి.ఈ సినిమా సెట్స్‌లో దర్శకుడు హను రాఘవపూడి వర్కింగ్ స్టైల్, టేకింగ్ విధానం ప్రభాస్‌కు బాగా నచ్చినట్లు తెలుస్తోంది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో కథలోని డెప్త్, ఎమోషనల్ కంటెంట్ ప్రభాస్‌ను ఎంతగానో ఆకట్టుకున్నాయట. ఈ నేపథ్యంలోనే హను రాఘవపూడి చెప్పిన మరో సరికొత్త కథకు ప్రభాస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఫిలిం నగర్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న -ఫౌజీ- అనుకున్న దానికంటే అద్భుతంగా రావడంతో? రిపీట్ కొలాబరేషన్‌కు తీస్తున్నట్లు సమాచారం.ఈ ప్రాజెక్ట్‌ను టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థలలో ఒకటైన హోంబలే ఫిలిమ్స్ - మైత్రి మూవీ మేకర్స్ సంస్థల్లో ఏదో ఒకటి నిర్మించే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికే ఈ ప్రొడక్షన్ హౌస్‌లతో ప్రభాస్‌కు మంచి అనుబంధం ఉండటంతో త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే ఛాన్స్ ఉందంటున్నారు. మరోవైపు ప్రభాస్ ఖాతాలో ప్రకంపనలు సృష్టించేందుకు సిద్ధంగా ఉన్న -కల్కి 2-, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న -స్పిరిట్-.. అలాగే ప్రశాంత్ నీల్ తో -సలార్ 2- వంటి భారీ చిత్రాలు క్యూలో ఉన్నాయి.ఇలాంటి బిజీ షెడ్యూల్ మధ్యలోనూ మరో కొత్త సినిమాకు డార్లింగ్ డేట్స్ కేటాయించడం ప్రభాస్ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఒకరి తర్వాత ఒకరుగా క్రేజీ ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెడుతున్న రెబల్ స్టార్ వేగం చూస్తుంటే రాబోయే రెండు.. మూడేళ్లలో బాక్సాఫీస్ రికార్డులన్నీ డార్లింగ్ పేరిట ఖాయమనిపిస్తోంది. వరుస పాన్-ఇండియా చిత్రాలతో తెలుగు సినిమా స్థాయిని ప్రపంచవ్యాప్తంగా నెక్స్ట్ లెవెల్‌కు తీసుకువెళ్తున్నారు. ప్రభాస్ తో పాటు బన్నీ కూడా అదే రేంజ్ లో కెరీర్ ని ప్లాన్ చేసుకుని ముందుకెళ్తున్నారు. ఇదే తరహాలో రామ్ చరణ్, ఎన్టీఆర్, మహేష్ కూడా భవిష్యత్ ప్రాజెక్ట్ లను ప్లాన్ చేసుకుంటున్నారు. ఇప్పటికే వారంతా కూడా తదుపరి చిత్రాల విషయంలో ఓ నిర్ణయానికి వచ్చారు

భాస్ లైనప్ - హను రాఘవపూడితో మరో క్రేజీ ప్రాజెక్ట్!

ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్ వరుస ప్రాజెక్ట్‌లతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నారు. ఒకవైపు గ్లోబల్ ప్రాజెక్ట్‌లు చేస్తూనే.. మరోవైపు యువ దర్శకులతో ప్రయోగాత్మక చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ఇప్పటికే పలు భారీ బడ్జెట్ సినిమాలతో బిజీగా ఉన్న ప్రభాస్ షెడ్యూల్‌లో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేరనుందనే వార్తలు టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తోన్న -ఫౌజీ- షూటింగ్ చివరి దశకు చేరుకున్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ వార్ డ్రామాపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. ఈ సినిమా సెట్స్‌లో దర్శకుడు హను రాఘవపూడి వర్కింగ్ స్టైల్, టేకింగ్ విధానం ప్రభాస్‌కు బాగా నచ్చినట్లు తెలుస్తోంది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో కథలోని డెప్త్, ఎమోషనల్ కంటెంట్ ప్రభాస్‌ను ఎంతగానో ఆకట్టుకున్నాయట. ఈ నేపథ్యంలోనే హను రాఘవపూడి చెప్పిన మరో సరికొత్త కథకు ప్రభాస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఫిలిం నగర్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న -ఫౌజీ- అనుకున్న దానికంటే అద్భుతంగా రావడంతో? రిపీట్ కొలాబరేషన్‌కు తీస్తున్నట్లు సమాచారం.



బోల్డ్ స్ట్రీట్‌వేర్ స్టైల్‌లో మెరుపులు

## శ్రీలంకతో రెండో టెస్టుకు ముందు కుల్దీప్‌కు గంభీర్ కీలక సూచన!

- వికెట్ల కోసం తొందరపడొద్దని కుల్దీప్‌కు గంభీర్ సూచన
- మంచి స్పెల్‌పై దృష్టి పెట్టాలని సూచించిన గంభీర్
- 20 వికెట్లు తీయగల బౌలింగ్ దళమే లక్ష్యమని వివరణ
- పరిస్థితులకు తగ్గట్టే తుది జట్టును ఎంచుకుంటామని స్పష్టీకరణ
- కుల్దీప్‌ను అత్యంత ప్రమాదకర బౌలర్‌గా అభివర్ణన



పబ్లిక్ వ్యూ డెస్క్:వికెట్లు తీయాలనే ఆత్రుతతో బౌలింగ్ చేయకుండా మంచి స్పెల్ వేయడంపైనే దృష్టి పెట్టాలని భారత హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు సూచించాడు. శ్రీలంకతో ఆదివారం ప్రారంభమయ్యే రెండో టెస్టు నేపథ్యంలో జట్టు కూర్పుపై చర్చ జరుగుతున్న వేళ ఈ వ్యాఖ్యలు చేశాడు.

గాలేలో జరిగిన తొలి టెస్టులో కుల్దీప్ ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. దీంతో రెండో టెస్టులో అతడి స్థానం గురించి చర్చ జరుగుతోంది. జట్టులో సారాంశ్ జైన్ రూపంలో మరో స్పిన్ ఆల్‌రౌండర్ కూడా అందుబాటులో ఉన్నాడు.అయితే టెస్టు మ్యాచ్ గెలవాలంటే 20 వికెట్లు తీయగల అత్యుత్తమ బౌలింగ్ దళాన్ని ఎంపిక చేస్తామని గంభీర్ స్పష్టం చేశాడు. పరిస్థితులను బట్టి తుది జట్టును నిర్ణయిస్తామని చెప్పాడు.కుల్దీప్‌తో తన చర్చల గురించి మాట్లాడుతూ.. వికెట్ల కోసం అత్యాశ పడకుండా మంచి స్పెల్ వేయడంపైనే దృష్టి పెట్టాలని సూచించినట్లు తెలిపాడు. రిస్ట్ స్పిన్నర్లు వికెట్ల కోసం ఆత్రుత పడితే బౌలింగ్‌పై నియంత్రణ కోల్పోయే అవకాశం ఉంటుందని అన్నాడు.కుల్దీప్ సామర్థ్యంపై తమకు పూర్తి నమ్మకం ఉందని గంభీర్ పేర్కొన్నాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా అతడు ప్రమాదకర బౌలర్‌గా మారగలడని తెలిపాడు. అయితే పరిస్థితులకు అనుగుణంగా ఫలితం ఇచ్చే బౌలింగ్ దళానికే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశాడు.గాలే టెస్టు పిచ్‌పై కూడా గంభీర్ సంతృప్తి వ్యక్తం చేశాడు. స్పిన్నర్లు, పేసర్లు, బ్యాటర్లకు ఆ పిచ్ సహకరించిందని అన్నాడు. ఐదు రోజుల పాటు తీవ్రంగా శ్రమిస్తేనే టెస్టు మ్యాచ్ గెలవగలమని చెప్పాడు.అలాగే ఐదుగురు ప్రధాన బౌలర్లతో ఆడటం జట్టుకు వ్యూహాత్మకంగా ప్రయోజనకరమని పేర్కొన్నాడు. ఫ్లాట్ పిచ్‌లపై బౌలర్లను రొటేట్ చేసేందుకు ఇది అవకాశం ఇస్తుందని తెలిపాడు.

## 15 ఏళ్ల వైభవ్.. టెస్టుల్లోనూ అదరగొడతాడా? ద్రవిడ్ ఏమన్నాడంటే!

- వైభవ్ టెస్టు క్రికెట్‌కు కొత్త ఊపు తేగలడన్న ద్రవిడ్
- దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ తరఫున ఆడనున్న వైభవ్
- రెడ్‌బాల్ క్రికెట్‌లో వైభవ్‌కు మరింత అనుభవం అవసరమన్న ద్రవిడ్
- వైభవ్ ఎదుగుదలపై ఓపిక అవసరమని ద్రవిడ్ సూచన
- సెప్టెంబరులో ఆస్ట్రేలియా-ఏతో ఇండియా-ఏ అనధికారిక టెస్టులు



పబ్లిక్ వ్యూ డెస్క్: టీ20 క్రికెట్‌లో సంచలనం సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీ.. భవిష్యత్తులో టెస్టు క్రికెట్‌కు కొత్త ఉత్సాహాన్ని తీసుకురాగలడని భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ అన్నాడు. అయితే 15 ఏళ్ల వైభవ్ ఎదుగుదలను జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించాడు. అతడికి తగినంత సమయం, అనుభవం ఇవ్వాలని చెప్పాడు.వైభవ్ దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ తరఫున ఆడనున్నాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో ఇప్పటికే సత్తా చాటిన అతడికి.. రెడ్‌బాల్ క్రికెట్‌లో నిలకడ సాధించేందుకు ఇది కీలక అవకాశం. 2025 ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున వైభవ్‌కు ద్రవిడ్ కోచ్‌గా వ్యవహరించాడు.వైభవ్ ఇప్పటివరకు ఎనిమిది ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. అతడి సగటు 17.25గా ఉంది. దేశవాళీ రెడ్‌బాల్ క్రికెట్‌లో ఎక్కువకాలం వరుసగా ఆడే అవకాశం అతడికి ఇప్పటివరకు పెద్దగా దక్కలేదు. దులీప్ ట్రోఫీతో ఆ లోటు తీరే అవకాశం ఉంది. సెప్టెంబరులో ఆస్ట్రేలియా-ఏతో ఇండియా-ఏ రెండు అనధికారిక టెస్టులు ఆడనుంది. ఈ మ్యాచ్‌లు కూడా వైభవ్‌కు ఉపయోగపడే అవకాశముంది.టీ20 క్రికెట్‌కు, టెస్టు క్రికెట్‌కు చాలా తేడా ఉంటుందని ద్రవిడ్ పేర్కొన్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఇన్నింగ్స్‌ను నిర్మించడం, ఒత్తిడిని తట్టుకోవడం, ఎక్కువసేపు ఏకాగ్రతతో బ్యాటింగ్ చేయడం వైభవ్ నేర్చుకోవాల్సి ఉంటుందని చెప్పాడు.వైభవ్ సూర్యవంశీకి ఇంకా 15 ఏళ్లేనని ద్రవిడ్ గుర్తు చేశాడు. అతడి కెరీర్‌లో విజయాలతో పాటు వైఫల్యాలు కూడా వస్తాయని పేర్కొన్నాడు. అందుకే అతడిపై ఓపికతో వ్యవహరించాలని సూచించాడు.టెస్టు క్రికెట్ మనుగడ సాగించాలన్నా, ఎదగాలన్నా మూడు ఫార్మాట్లలో ఆడగల ఆటగాళ్లు అవసరమని ద్రవిడ్ అన్నాడు. వైభవ్ భవిష్యత్తులో భారత్ తరఫున టెస్టు ఆటగాడిగా ఎదిగితే ప్రపంచ క్రికెట్‌కే అది ఆసక్తికర పరిణామమవుతుందని పేర్కొన్నాడు.

## ‘లైక్స్, వ్యూస్ కాదు.. ట్రోఫీలే ముఖ్యం’.. గంభీర్ కీలక వ్యాఖ్యలు

- టెస్టుల్లో భారత్ ఇబ్బందుల్లో లేదన్న గంభీర్
- ర్యాంకింగ్స్ కంటే ట్రోఫీలు గెలవడమే లక్ష్యమని స్పష్టీకరణ
- శ్రీలంకపై భారత్ 1-0తో సిరీస్‌లో ఆధిక్యం
- గిల్, పడిక్కల్, సుతార్‌పై గంభీర్ విశ్వాసం
- 20 వికెట్లు తీసే బౌలింగ్ కూర్పే కీలకమని వెల్లడి



పబ్లిక్ వ్యూ డెస్క్: భారత టెస్టు జట్టు కష్టాల్లో ఉందన్న వాదనను హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తోసిపుచ్చారు. ఇటీవల ఎదురైన పరాజయాలను పతనంగా చూడొద్దని అన్నారు. జట్టు ప్రస్తుతం మార్పుల దశలో ఉందని స్పష్టం చేశాడు. తనకు ర్యాంకింగ్స్, సోషల్ మీడియాలో లైక్స్, వ్యూస్ హడావుడి కంటే ట్రోఫీలు గెలవడమే ముఖ్యమని చెప్పాడు.శ్రీలంకతో రెండో టెస్టుకు భారత్ సిద్ధమవుతోంది. గాలేలో జరిగిన తొలి టెస్టులో భారత్ 165 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. కొలంబో టెస్టుతో సిరీస్ విజేత ఎవరో తేలనుంది.రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత భారత జట్టు భారీ మార్పులకు లోనైంది. న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో స్వదేశీ సిరీస్‌ల్లో ఓటములు ఎదురయ్యాయి. ఆస్ట్రేలియా పర్యటనలోనూ భారత్‌కు నిరాశే ఎదురైంది. అయినా జట్టు గాడి తప్పిందని అనుకోవద్దని గంభీర్ అన్నాడు."మేం టెస్టు క్రికెట్‌లో ఇబ్బంది పడటం లేదు. ఇంగ్లండ్ పర్యటన తర్వాత సహేతుకమైన క్రికెట్ ఆడుతున్నాం. నా పని ట్రోఫీలు గెలవడం. నేను పట్టించుకునేది అదే" అని గంభీర్ స్పష్టం చేశాడు.కొత్త తరం ఆటగాళ్లపై గంభీర్ నమ్మకం వ్యక్తం చేశాడు. కొలంబోలో 20 వికెట్లు తీసే అత్యుత్తమ బౌలింగ్ కూర్పుతో బరిలోకి దిగుతామని చెప్పాడు. కుల్దీప్ యాదవ్ మంచి బౌలర్ అని పేర్కొన్నాడు. ఒకటి రెండు మ్యాచ్‌ల ప్రదర్శన ఆధారంగా ఆటగాళ్లను పక్కన పెట్టకూడదన్నాడు. క్రికెట్‌లో ఎత్తుపల్లాలు సహజమని, ఆటగాళ్లకు మరింత సమయం ఇవ్వాలని సూచించాడు. గిల్, పడిక్కల్, సుతార్‌లపై గంభీర్ విశ్వాసం ప్రకటించాడు. మూడు టెస్టుల సిరీస్‌లకు గంభీర్ మద్దతు తెలిపాడు. తొలి టెస్టులో ఓడిన జట్టుకు పుంజుకునే అవకాశం మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఎక్కువగా ఉంటుందని చెప్పాడు. శ్రీలంకతో ప్రస్తుత సిరీస్ రెండు టెస్టులకే పరిమితం కావడంతో రెండో మ్యాచ్ ఫలితమే సిరీస్‌ను నిర్ణయించనుంది.

On behalf of Published and owned by CHIRIKI LOKESWARA RAO , Published at D.NO: 12-132, B.C. COLONY, VILLAGE PARAWADA, POST & MANDAL, ANAKAPALLI DIST, ANDHRA, ANDHRAPRADESH -531021. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, FLAT.NO: 504, BHARAT TOWERS, 5TH LANE, DWARAKA NAGAR, DISTRICT VISAKHAPATNAM, ANDHRAPRADESH-530018. Editor: CHIRIKI LOKESWARA RAO, (Responsible for selection of news under the PRB Act ) PRGI No: APTEL/2023/88653